




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:04 సంచిక :347 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం- 31 -ఆగస్టు - 2025


## 50 ఆయుధాలకే పాక్? తోకముడిచింది’

### ఆపరేషన్ సిందూర్ గురించి కీలక విషయాలు

### తెలిపిన ఎయిర్ చీఫ్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ



ఢిల్లీ : పాకిస్థాన్ సైనిక లక్ష్యాలపై భారత వైమానిక దళం 50 కంటే తక్కువ ఆయుధాలు ప్రయోగించిందని వైస్? చీఫ్? ఎయిర్? మార్షల్? నర్మదేశ్వర్? తివారీ అన్నారు. దాంతో మే 10 నాటికి యుద్ధం ముగింపు పలకాల్సి వచ్చిందని పేర్కొన్నారు. మే 9, 10 తేదీల మధ్య? పాక్?పై జరిపిన దాడుల్లో భారత వైమానిక దళం పూర్తి అధిపత్యం సాధించగలిగిందని తెలిపారు. ఓ జాతీయ మీడియా సదస్సులో ఆపరేషన్? సిందూర్?కు మిగతా..2లో

## 170 గంటల పాటు భరతనాట్యం

### కర్ణాటకలో రిమోనా రికార్డ్?ను బ్రెక్? చేసిన విదుషి దీక్ష

### 170గంటల పాటు భరతనాట్యం చేస్తూ ప్రపంచ రికార్డ్



ఇటీవల కర్ణాటకకు చెందిన భరతనాట్య కళాకారిణి రెమోనా ఎవీట్ పెరీరా 7 రోజులు వ్యవధిలో 170 గంటల పాటు నృత్యం చేసి ప్రపంచ రికార్డ్?లో స్థానం సంపాదించింది. ఎక్కువ గంటల పాటు నాట్యం చేసి ‘గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్’లో చోటు దక్కించుకుంది. తాజగా ఆ రికార్డ్?ను బ్రెక్? చేసింది మంగళూరుకు చెందిన భరతనాట్య కళాకారిణి విదుషి దీక్ష. 170 గంటలకుపైగా నిరంతరాయంగా భరతనాట్యం చేసి గోల్డెన్ బుక్? ఆఫ్? వరల్డ్?లో చోటు దక్కించింది.

ప్రపంచ రికార్డ్?లో స్థానం సంపాదించిన దీక్షమిగతా..2లో

## చెన్నైలో ఉన్నప్పటి నుంచి కనకరత్నమ్మ గారు

# ఎంతో ఆప్యాయత చూపేవారు

- ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి
- కనకరత్నమ్మ కన్నుమూత
- ఆమె మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందన
- చెన్నై రోజుల నుంచే ఆ కుటుంబంతో
- తనకు అనుబంధం ఉందని వెల్లడి
- తమ వదిన సురేఖను ఎంతో
- ఆదర్శంగా పెంచారని కొనియాడిన పవన్
- అల్లు అరవింద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి




## కుప్పానికి రెండేళ్ల ముందే

# కృష్ణా పుష్కరాలు వచ్చాయి

### ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత తనదని వెల్లడి

- కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- రాయలసీమలో కరవు వస్తే పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నామని గుర్తు చేశారు.
- కుప్పం నియోజకవర్గానికి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయని, వేలమందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని మాటిచ్చారు.




అమరావతి : కుప్పం నియోజకవర్గ ప్రజలకు ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తన జల సంకల్పాన్ని దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కుప్పంలోని పరమసముద్రం చెరువుకు కృష్ణా జలాలు చేరుకున్న సందర్భంగా జలహారతి ఇచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. దేశానికే అన్నదాతగా కృష్ణా, గోదావరి రైతులు తయారయ్యారని, గోదావరి జిల్లాల్లో ఎక్కడికెళ్లినా కాటన్‌దొర విగ్రహాలుంటాయని చెప్పారు.

## తిరుమలలో త్వరలో మరో భవనం అందుబాటులోకి..

### 2500 మంది భక్తులకు ఈజీగా వసతి



తిరుమల, ఆగస్టు 30: తిరుమలలో నూతనంగా నిర్మించిన యాత్రికుల వసతి సముదాయం-5 భవనాన్ని అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరితో కలిసి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు శనివారం పరిశీలించారు. భవనంలోని హాళ్లు, కళ్యాణ కట్ట, మరుగుదొడ్లు, అన్న ప్రసాద వితరణ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ అధికారులు అద్భుతంగా ఈ సముదాయాన్ని నిర్మించారని అభినందించారు.

## బీహార్‌లో రాహుల్ గాంధీకి నిరసన సెగ

- నల్ల జెండాలు చూపినవారికి మిఠాయిలు పంపిణీ
- ప్రధాని మోదీపై వ్యాఖ్యలకు బీజేవైఎం ఆగ్రహం
- ఓట్లు దొంగిలిస్తున్నారంటూ బీజేపీ, ఈసీపై ఆరోపణలు
- ‘వోటర్ అధికార్ యాత్ర’లో రాహుల్ కీలక వ్యాఖ్యలు




ఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన రాజకీయ యాత్రలో ఓ అనూహ్య చర్యతో అందరినీ ఆశ్చర్యపరిచారు. బీహార్‌లో తనకు వ్యతిరేకంగా నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్న వారికి ఆయన స్వయంగా మిఠాయిలు అందించారు. బీహార్‌లో ‘వోటర్ అధికార్ యాత్ర’ నిర్వహిస్తున్న రాహుల్ గాంధీకి భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) కార్యకర్తల నుంచి నిరసన ఎదురైంది. ఇటీవల రాహుల్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన తల్లిని ఉద్దేశించి కొందరు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వారు నల్ల జెండాలు ప్రదర్శించారు. అయితే, నిరసనకారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేయకుండా రాహుల్ గాంధీ వారి వద్దకు మిఠాయిలు పంపించి సానుకూల దృక్పథాన్ని ప్రదర్శించారు. ఈ నిరసనల మధ్యే రాహుల్ గాంధీ తన యాత్రను కొనసాగించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పాటు ఎన్నికల సంఘం కూడా కలిసి దేశంలో ఓట్లను దొంగిలిస్తున్నాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

## ట్రంప్ ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల్లో వదంతులు

- ‘ట్రంప్ ఈజ్ డెడ్’ హ్యాష్‌ట్యాగ్‌తో వేలల్లో పోస్టులు
- ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్యలతో పెరిగిన అనుమానాలు
- ట్రంప్ చాలా ఆరోగ్యంగా ఉన్నారని స్పష్టం చేసిన వాన్స్
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న అధ్యక్షుడు ట్రంప్




ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల్లో ఊహాగానాలు వెల్లువెత్తాయి. శనివారం ‘ఎక్స్’ వేదికగా ‘ట్రంప్ ఈజ్ డెడ్’ అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లో ఉండటం కలకలం రేపింది.

## ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు కోసం

# చైనాకు ప్రధాని మోదీ

- టియాన్జిన్ నగరానికి చేరుకున్న భారత ప్రధాని
- చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేకంగా భేటీ
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ చర్చలు జరపనున్న మోదీ
- అమెరికా సుంకాల నేపథ్యంలో పర్యటనకు పెరిగిన ప్రాధాన్యం



ఢిల్లీ : అమెరికాతో వాణిజ్య సంబంధాలు కాస్త బెడిసికొట్టిన కీలక తరుణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన శనివారం చైనాలోని టియాన్జిన్ నగరానికి చేరుకున్నారు. ఏడేళ్ల విరామం తర్వాత చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీకి అక్కడి ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. ఇటీవల భారత్‌పై అమెరికా 50 శాతం మేర వాణిజ్య సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఇందులో 25 శాతం సుంకాన్ని విధించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ చైనా పర్యటనకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. మిగతా..2లో

## అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజులే

# జరుపుతారట!




- అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని విమర్శ
- వరదలపై చర్చకు వస్తే అధికార కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోందని ఆగ్రహం
- సమావేశాలు 15 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో కోరామన్న హరీశ్ రావు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50శాతం పరిమితి ఎత్తివేత

# కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

- అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమావేశంలో చర్చ




హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై జీవో ఇవ్వాలని కేబినెట్? నిర్ణయించింది. పంచాయతీల్లో రిజర్వేషన్లు 50 శాతం పరిమితి ఎత్తివేస్తూ జీవో ఇవ్వాలని మరో నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ జీవో ఇవ్వాలని, ఆ జీవో ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్?లో నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం రేవంత్? రెడ్డి అధ్యక్షతన కేబినెట్? భేటీ జరిగింది. కేబినెట్? భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లపై మంత్రివర్గంలో కీలక చర్చ జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి తెలిపారు. రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేస్తూ గతంలోనే గవర్నర్?కు ఆర్డినెన్స్? పంపించామన్నారు. రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదించే అంశంపై చర్చించామని పేర్కొన్నారు. గోశాలలకు సంబంధించి ఒక బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. నేషనల్? హైడ్రాలజీ ప్రాజెక్టు అంశంపై కూడా చర్చించామని చెప్పారు.

## అప్పుడే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలి..

## కాంగ్రెస్ సర్కార్‌కు కిషన్ రెడ్డి సూచన




- అక్టోబర్ లేదా నవంబర్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగునుందని
- ఆరు గ్యారంటీలు అమలు చేశాకే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలని సూచించారు.
- కాంగ్రెస్‌కి బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

## మొదటి పేజీ తరువాయి

# బీహార్‌లో రాహుల్ గాంధీకి నిరసన సెగ

బీహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా చేపట్టిన ఈ యాత్ర దేశవ్యాప్త ఉద్యమంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధానిపై అనుచిత వ్యాఖ్యల వీడియో వైరల్ కావడంతో బీజేపీ తీవ్రంగా స్పందించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై రాహుల్ స్పందిస్తూ, "సత్యం, అహింస గెలుస్తాయి... అసత్యం, హింస నిలబడవు" అని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది దళితులు, మైనారిటీలు, మహిళలదని, కానీ మోదీ ప్రభుత్వం గెలుపు కోసం ఓట్లను దొంగిలిస్తోందని ఆయన ఆరోపించారు. బీహార్‌లో ఒక్క ఓటు కూడా దొంగతనానికి గురికాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

# ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు కోసం చైనాకు ప్రధాని మోదీ

ప్రపంచ దేశాలన్నీ ఈ పర్యటనను ఆసక్తిగా గమనిస్తున్నాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన చేపట్టారు. సదస్సు సందర్భంగా ఆయన జీ జిన్‌పింగ్‌తో పాటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తోనూ విడిగా సమావేశం కానున్నారు. ఇతర దేశాల నేతలతోనూ ప్రధాని చర్చలు జరిపే అవకాశం ఉంది. జపాన్ పర్యటనను ముగించుకున్న వెంటనే ప్రధాని మోదీ నేరుగా చైనాకు బయల్దేరి వెళ్లారు.

# అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజులే జరుపుతారట!

హైదరాబాద్: వరదలపై చర్చకు వస్తే అధికార కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోందని బీఆర్‌ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని ఆయన విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో కోరామని హరీశ్ రావు తెలిపారు. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకు పైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్సుమెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరామని ఆయన అన్నారు.

# చెన్నైలో ఉన్నప్పటి నుంచి కనకరత్నమ్మ గారు ఎంతో ఆప్యాయత చూపేవారు

అమరావతి : ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి, దివంగత ప్రముఖ నటుడు అల్లు రామలింగయ్య అర్ధాంగి అల్లు కనకరత్నమ్మ తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలియగానే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కనకరత్నమ్మ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్, అల్లు కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. చెన్నైలో ఉన్నప్పటి నుంచి కనకరత్నమ్మ ఎంతో ఆప్యాయత చూపేవారని ఆయన స్మరించుకున్నారు. ఆమె గొప్ప మాతృమూర్తి అని, తమ వదినమ్మ అయిన సురేఖ గారిని ఎంతో ప్రేమాభిమానాలతో తీర్చిదిద్దారని పవన్ కల్యాణ్ కొనియాడారు. చుట్టూ ఉన్నవారి పట్ల ప్రేమగా మెలగడం సురేఖ గారు తల్లి కనకరత్నమ్మ నుంచే నేర్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. కనకరత్నమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ కష్ట సమయంలో అల్లు అరవింద్ గారికి, వారి కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

# ట్రంప్ ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల్లో వదంతులు

ఈ హ్యాష్‌ట్యాగ్‌తో వేలాది పోస్టులు వెలువడటంతో 79 ఏళ్ల ట్రంప్ ఆరోగ్య పరిస్థితిపై జరుగుతున్న ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసినట్టయింది. ఈ వదంతులకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు మరింత బలం చేకూర్చాయి. ఆగస్టు 27న ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, "ఒకవేళ ఏదైనా విషాదం సంభవిస్తే, బాధ్యతలు చేపట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను" అని అన్నారు. అయితే, అదే సమయంలో అధ్యక్షుడు ట్రంప్ చాలా చురుగ్గా, ఆరోగ్యంగా ఉన్నారని కూడా ఆయన పేర్కొన్నారు. "ట్రంప్ రాత్రింబవళ్లు ఎంతో ఉత్సాహంగా పనిచేస్తారు. ఆయన ఆరోగ్యం చాలా బాగుంది" అని వాన్స్ వివరించారు. అయినప్పటికీ, ఆయన చేసిన "విషాదం" అనే వ్యాఖ్యను పట్టుకుని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ఊపందుకుంది. కొన్ని నెలలుగా ట్రంప్ ఆరోగ్యంపై వివిధ రకాల వార్తలు వస్తున్నాయి. జూలైలో ఆయన చేతిపై గాయపు మచ్చలు, కాళ్ల వాపులతో కనిపించడం చర్చనీయాంశమైంది. ఇటీవలి కాలంలో మళ్లీ అలాంటి చిత్రాలే బయటకు రావడం, వాటిని మేకప్‌తో కప్పిపుచ్చే ప్రయత్నం చేశారన్న ఆరోపణలు రావడంతో అనుమానాలు బలపడ్డాయి. దీనికితోడు, ఆయన కొంతకాలంగా బహిరంగంగా కనిపించడం లేదనే ప్రచారం కూడా ఈ వదంతులకు కారణమైంది. అయితే, ఈ ప్రచారంలో వాస్తవం లేదని తెలుస్తోంది. ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో చురుగ్గానే ఉన్నారు. ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో శనివారం తెల్లవారుజామున 3:40 గంటలకు కూడా ఒక పోస్ట్ చేశారు. వాషింగ్టన్ కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం 6:40 గంటల సమయానికి ఆయన ఆ పోస్టు పెట్టారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50శాతం పరిమితి ఎత్తివేత - కేబినెట్? భేటీలో కీలక నిర్ణయాలు

బీసీ రిజర్వేషన్లపై మంత్రివర్గంలో కీలక చర్చ జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి వెల్లడించారు. రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేస్తూ గతంలోనే గవర్నర్?కు ఆర్డినెన్స్? పంపించామన్నారు. రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదించే అంశంపై చర్చించామని వివరించారు. భవిష్యత్తులో వరదల నియంత్రణం, అప్రమత్తతకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించామన్నారు. 2022-23 రబీ సీజన్? ధాన్యం సేకరణ, మిల్లింగ్?, టెండర్లలో అవకతవకలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి బియ్యం అప్పగించని మిల్లర్లపై తీసుకునే చర్యలపై కూడా చర్చించామన్నారు. సహకార సంఘాల ఎన్నికలు ఆలస్యం అయ్యాయని అన్నారు. కామారెడ్డి, మెదక్? జిల్లాల్లో భారీ నష్టం : భారీ వర్షాల వల్ల కామారెడ్డి, మెదక్? జిల్లాల్లో భారీ నష్టం జరిగిందని మంత్రి పొంగులేటి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, రహదారుల నష్టం అధికంగా జరిగాయన్నారు. వరద నష్టాన్ని అంచనా వేసి పూర్తి వివరాలతో రావాలని అధికారులకు చెప్పామన్నారు. అధికారుల నివేదిక వచ్చాక ప్రజలకు న్యాయం చేయాలని మంత్రివర్గంలో చర్చించామని మంత్రి పొంగులేటి వివరాలను వెల్లడించారు. గవర్నర్? కోటా ఎమ్మెల్సీలు ఎంపిక : అలాగే గవర్నర్? కోటా ఎమ్మెల్సీల కింద కోదండరామ్, అజారుద్దీన్‌ను ఎంపిక చేయాలని కేబినెట్? నిర్ణయించింది. ఈ మేరకు మంత్రిమండలిలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో సిఫార్సు చేసిన అమేర్? అలీఖాన్? స్థానంలో అజారుద్దీన్?కు చోటు కల్పించారు.

# అప్పుడే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలి.. కాంగ్రెస్ సర్కార్‌కు కిషన్ రెడ్డి సూచన

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి  కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తరహాలోనే రేవంత్ రెడ్డి  పాలన సాగుతోందన్నారు. అక్టోబర్ లేదా నవంబర్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగనుందని చెప్పారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. తప్పకుండా బీజేపీకే అవకాశం ఇవ్వాలని చూస్తున్నారని అన్నారు. బీసీల ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు లేదని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేశాకే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో రేపు మా స్టార్ బ్యాట్స్‌మెన్ నువ్వే! మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి మధ్య ఆసక్తికర సంభాషణ అంతకుముందు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కి బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సీలింగ్ ఎత్తివేతపై అవగాహన లేకుండా ముందుకెళ్తోందని మండిపడ్డారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు పరిగణనలోకి తీసుకోలేదు. హైకోర్టు డెడ్‌లైన్‌తో హడావుడిగా నిర్ణయం తీసుకున్నారని ఎద్దేవా చేశారు. ఇది లీగల్‌గా నిలబడే అవకాశం లేదని రఘునందన్‌రావు అన్నారు.

ఎడారిని తలపిస్తున్న కన్నాపూర్ చెరువు

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు అవగాహన లేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శలు చేశారు. ప్రత్యేక జీవోలతో బీసీ రిజర్వేషన్లు సాధ్యం కాదని అన్నారు. లీగల్‌గా వచ్చే అడ్డంకులకు కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పారు. ముస్లింలను జతచేసి బీసీ రిజర్వేషన్లంటే ఎలా సాధ్యం అని అనుమానం వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

# తిరుమలలో త్వరలో మరో భవనం అందుబాటులోకి.. 2500 మంది భక్తులకు ఈజీగా వసతి

2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బోర్డు ఆమోదం తెలిపిన ఈ ప్రాజెక్టు ద్వారా తిరుమలలో యాత్రికుల వసతి సమస్యకు కొంత మేర ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రస్తుతం తిరుమలలో 45 వేలమందికి మాత్రమే వసతి సౌకర్యాలు ఉన్నాయని, కొత్తగా నిర్మించిన పీఏసీ%-%5లో 2,500 మంది యాత్రికులు సులభంగా వసతి పొందగలరని వివరించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రానున్న బ్రహ్మోత్సవాల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ సముదాయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నూతన పీఏసీ భవనంలో అనేక ఆధునిక మార్పులు చేశామని పేర్కొన్నారు. 2,500 మందికి వసతి సౌకర్యం కల్పించినప్పటికీ, అవసరమైతే మరో 1,000 మంది యాత్రికులను కూడా సర్దుబాటు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. చంటి పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా మిల్క్ ఫీడింగ్ గది ఏర్పాటు చేశామని చెప్పారు.

# కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి

## మొదటి పేజీ తరువాయి

కాటన్‌దొరను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటారంటే ఆయన చేసిన సేవనే కారణమని అన్నారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మిగులు జలాలు రాయలసీమకు తరలించాలని సంకల్పించారని, రాయలసీమలో కరవు వస్తే పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నామని గుర్తు చేశారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ ఎన్డీయే అని, సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసిన పార్టీ ఎన్డీయే అని తెలిపారు.

### కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి: సీఎం చంద్రబాబు



వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా: తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఇస్తున్నామని, మెగా డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగాలిచ్చి మాట నిలబెట్టుకుంటున్నామని చంద్రబాబు తెలిపారు. ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వమన్న సీఎం, ప్రతిఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కుప్పం నియోజకవర్గానికి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయని, వేలమందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని మాటిచ్చారు. తాను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తానన్న సీఎం, పవిత్రమైన సంకల్పం ఉంటే జయప్రదమవుతుందని చెప్పారు. రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని, 2014-2019లో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు ఖర్చుపెట్టామని అన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు ఖర్చుపెట్టారని, గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళు కూడా బయటనుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశామని ఎద్దేవా చేశారు. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులను చూశామని, అసత్యాలు చెప్పడంలో వైఎస్సార్సీపీ దిట్ట అని మండిపడ్డారు. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే పని అని, నీళ్లు వచ్చేసరికి వైఎస్సార్సీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారమని ధ్వజమెత్తారు. నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం: ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత తనదని, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయని, గొలుసుకట్టు చెరువులు ఉన్నాయని పేర్కొన్నారు. చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉందన్న చంద్రబాబు, నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం అని, చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమని అన్నారు. కృష్ణా జలాలు 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత టీడీపీది అని, ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెలుగుదేశం అని పేర్కొన్నారు. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందని, 33 లక్షలమందికి తాగునీరు అందుబాటులో ఉంటుందని చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయని, ఫేజ్-1 కింద 2 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 కింద 4 లక్షల ఎకరాలకు నీరందుతోందన్నారు. కర్నూలులో కృష్ణగిరి, పత్తికొండ రిజర్వాయర్లకు, అనంతపురంలో జీడిపల్లి రిజర్వాయర్‌కు, పెన్నాఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీళ్లు నింపామని గుర్తు చేశారు. ఇవాళ కుప్పానికి నీళ్లొచ్చాయన్న సీఎం, రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. నీళ్లు సద్వినియోగం చేసుకోవాలి : రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందని, పోలవరం - బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నా నది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదని పేర్కొన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలన్న సీఎం, నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ నేతలకు సూచిస్తున్నానని చెప్పారు. నీళ్లు ఉన్నప్పుడు తెలియదని, అవి లేనప్పుడే వాటి విలువ తెలుస్తుందని అన్నారు. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యమని వెల్లడించారు. పరమసముద్రం నిండు సముద్రంగా కనిపిస్తోంది: ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నామన్న చంద్రబాబు, అభివృద్ధి యజ్ఞాన్ని భగ్నం చేయడానికి అన్నివిధాలా ప్రయత్నిస్తున్నారని, మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని సవాల్ విసిరారు. వైఎస్సార్సీపీ ఒక విషవృక్షంగా తయారైందన్న చంద్రబాబు, మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. పరమసముద్రం నిండు సముద్రంగా కనిపిస్తోందని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తన సంకల్పాన్ని దెబ్బతీయలేరని చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేసుకున్నామని, హంద్రీనీవా, గాలేరు-నగరి పూర్తి చేసి అన్ని రిజర్వాయర్లకు నీళ్లిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ప్రశాంతమైన కుప్పంలో రప్పారప్పా రాజకీయాలు చేయాలని చూశారన్న చంద్రబాబు, ఇలాంటి రాజకీయాలు చేయాలనుకుంటే ప్రజలు ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్టలో ఏమైందో అందరూ చూశారని, రాజకీయం అంటే సేవాభావం ఉండాలని, రౌడీయిజం కాదని హితవు పలికారు.

# 50 ఆయుధాలకే పాక్? తోకముడిచింది'

## మొదటి పేజీ తరువాయి

సంబంధించి సరికొత్త విషయాలను ఆయన పంచుకున్నారు. ఆపరేషన్? సిందూర్? సమయంలో కీలక పాత్ర పోషించిన సీనియర్? ఐఏఎఫ్? అధికారి నర్మదేశ్వర్? తివారీ పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాల గురించి వివరించారు. అత్యంత కచ్చితత్వంతో పాకిస్థాన్?లోని ఉగ్రస్థావరాలపై భారత వైమానిక దళాలు విరుచుకుపడ్డాయని ఆయన తెలిపారు. దీంతో దాయాది దేశం కాళ్లబేరానికి వచ్చిందన్నారు. అందుకు భారత వైమానిక దళం 50 కంటే తక్కువ ఆయుధాలనే ప్రయోగించిందని వెల్లడించారు.

### 'ఆపరేషన్? సిందూర్?తో పాక్?కు? గట్టి సందేశం పంపాం'

యుద్ధాన్ని ప్రారంభించడం సులభమే కాని ముగించడం అంత సులువైన పని కాదని ఎయిర్ చీఫ్? నర్మదేశ్వర్? తివారీ తెలిపారు. యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకొని బలగాలను సంసిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా ఎదుర్కొనేలా ప్రణాళికలు రచించామని తెలిపారు. ఆపరేషన్? సమయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు పాక్? లక్ష్యాలను 1971 యుద్ధంలో కూడా ఛేదించలేదని అన్నారు. తాము ప్రతి ఆయుధాన్ని లెక్కించామని, అది తమ ప్రణాళికదారుల సామర్థ్యాన్ని తెలుపుతోందని వివరించారు. ఆపరేషన్? సిందూర్?తో పాక్?కు? గట్టి సందేశం పంపామని అన్నారు. ఈ ఆపరేషన్?లో హతమైన ఉగ్రవాదులకు ప్రభుత్వం అంతక్రియలు నిర్వహించిన దృశ్యాలను ఈ సందర్భంగా ఆయన ప్రదర్శించారు. పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడికి బదులుగా ఏప్రిల్? 29న ఉగ్ర స్థావరాలను షార్ట్?లిస్ట్? చేసుకున్నామని తెలిపారు. కాగా ఏప్రిల్? 22న పహల్గాం?లో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి భారత్? భగ్గుమంది. ప్రతిస్పందనగా పాక్? నియంత్రణలో ఉన్న ఉగ్రస్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడింది. మే 7న ప్రారంభించిన వైమానిక దాడులకు ఆపరేషన్? సిందూర్ అని నామకరణం చేసింది. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ దాడులు తీవ్ర ఘర్షణలకు దారితీశాయి. మే 10న సైనిక చర్యలు ఆపడంపై ఒక అవగాహన ఒప్పందంతో కాల్పుల విరమణ జరిగింది. సుదూర ప్రాంతాల్లో ఉన్న లక్ష్యాలను ఛేదించడంలో భారత వైమానిక దళం? అత్యంత కచ్చితత్వం ప్రదర్శించిందన్నారు. శత్రు లక్ష్యాలను ఛేదించడానికి ఇటువంటి దీర్ఘ- శ్రేణి మిస్సైళ్లను ఉపయోగించడం



ప్రమాదకరమని, కానీ ఇండియన్? ఎయిర్?ఫోర్స్? ఈ మిషన్?ను పరిపూర్ణతతో అమలు చేసిందని ఆయన తెలిపారు. ఈ మిషన్?ను అమలు చేసిన వారు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. ఈ విజయం వెనుక చాలా మంది శ్రమ ఉందని తెలిపారు. అయితే ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై భారత్? దాడులు నిర్వహించిన తర్వాత పరిస్థితిని తీవ్రతరం చేయకూడదని భారత్? పాక్?కు తెలియజేసింది. కానీ పాక్? సైన్యం భారత్?పై ప్రతీకార దాడులు చేయడంతో? దాయాది దేశానికి భారత్ గట్టిగా బదులిచ్చింది.

# 170 గంటల పాటు భరతనాట్యం

## మొదటి పేజీ తరువాయి

విదుషి దీక్ష ఆగస్టు 21 మధ్యాహ్నం 3:30 గంటలకు నాట్యం చేయడం ప్రారంభించింది. తొమ్మిది రోజుల్లో 216 గంటల పాటు నాట్యం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఆగస్టు 28 సాయంత్రం 5:30గంటలకు 170 గంటలు మార్క్?ను దాటిందని నిర్వాహకులు తెలిపారు. మణిపాల్?కు చెందిన రత్న సంజీవ కళామండలి ఆధ్వర్యంలో ఆగస్టు 30వ తేదీ వరకు 216 గంటల పాటు నిరంతరాయంగా నృత్యం చేయనుంది విదుషి దీక్ష.

### 170గంటల పూర్తి చేసిన విదుషి దీక్ష భరతనాట్యం చేస్తున్న విదుషి దీక్ష

విదుషి దీక్ష అసాధారణ ప్రతిభను, పట్టుదలను గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్? ఆసియా హెడ్ డాక్టర్ మనీశ్ విష్ణోయ్ అభినందించారు. ఓ చిన్న గ్రామం, సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయి గొప్ప ఘనతను సాధించిందని తెలిపారు. పట్టుదలతో ప్రపంచ రికార్డ్?లో చోటు సంపాదించి చరిత్ర




సృష్టించిందని అన్నారు. 170 గంటల రికార్డును బ్రేక్ చేసిన దీక్ష ఇప్పుడు 216 గంటల లక్ష్యం దిశగా నృత్యాన్ని కొనసాగిస్తోందన్నారు.

### నిరంతరాయంగా భరతనాట్యం చేస్తున్న దీక్ష రెమోనా ఎవెట్ గోల్డెన్ బుక్ రికార్డ్

ఇటీవల రెమోనా ఎవెట్ పెరీరా కూడా 170 గంటల పాటు నిరంతరాయంగా భరతనాట్యం ప్రదర్శించడం ద్వారా చరిత్ర సృష్టించింది. ఆమె మంగళూరులోని సెయింట్ అలోసియస్ విశ్వవిద్యాలయంలో బీఏ చివరి సంవత్సరం చదువుతోంది. ఈ భరతనాట్య ప్రదర్శనను 2025 జులై 21న ఉదయం 10.30 గంటలకు సెయింట్ అలోసియస్ కళాశాలలోని రాబర్ట్ సెక్వేరా ఆడిటోరియంలో గణేశుడి స్తుతితో ప్రారంభించింది. జులై 28న మధ్యాహ్నం 12 గంటలకు దుర్గాదేవి స్తుతితో ముగించింది. ఈ ఏడు రోజుల్లో రెమోనా ప్రతి మూడు గంటలకొకసారి 15 నిమిషాల విరామం తీసుకునేది. ఈ విరామ సమయంలో భోజనం చేసేది. అయితే, రెమోనా తల్లి గ్లాడిస్ పెరీరా ఏడు రోజుల పాటు తన కూతురికి అండగా ఉంటూ మద్దతు ఇచ్చింది. ఈ రికార్డును బద్దలు కొట్టడానికి రెమోనా రెండేళ్లు సిద్ధమైంది. రోజూ ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు, అలాగే సాయంత్రం 6- రాత్రి 9 గంటల వరకు రోజుకు 5-6 గంటలు సాధన చేసింది. అంతకుముందు 2023లో మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన 16 ఏళ్ల శ్రుష్టి సుధీర్ జగ్?పత్ 127 గంటల పాటు కథక్ నృత్యం చేసి ఈ ప్రపంచ రికార్డు నమోదు చేశారు. ఈ రికార్డును రెమోనా బద్దలు కొట్టింది. తాజాగా విదుషి దీక్ష ఆ రికార్డ్ బ్రేక్ చేసింది.

# వరదనూ వదలని బురద రాజకీయం

2023, జూలై నెల. తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరంగల్‌లోనూ వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. అదే నెల 26వ తేదీ అర్ధరాత్రి. మేఘ విస్ఫోటనం జరిగింది. మొగులు పగిలింది. ఏడాదిపాటు కురవాల్సిన వాన ఆ ఒక్క రాత్రే ఆకాశానికి చిల్లులు పడినట్టుగా కురిసింది. మోరంచ వాగు ఉగ్రరూపం దాల్చింది. అర్ధరాత్రి పల్లె గాఢ నిద్రలో ఉండగా, పక్కనే ఉన్న మోరంచపల్లి మీద మోరంచ వాగు విరుచుకుపడింది. క్షణాల్లోనే ఊరిని వరద ముంచెత్తింది. ఇంట్లోకి జొరబడి మంచాలను ముద్దాడితే కానీ, వారికి తెలియలేదు మోరంచ మహోగ్రరూపం. తేరుకున్న ఆ గ్రామ ప్రజలు వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు. చూస్తుండగానే మోరంచ అందర్నీ తనలో కలిపేసుకుంటున్నది. విషయం తెలుసుకున్న అధికార యంత్రాంగం ఆ ఊరికి చేరుకున్నది. కానీ, ఆ వరద ఉధృతిలో ముందుకు వెళ్లలేని పరిస్థితి. హుటాహుటిన రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం చేరవేశారు. అత్యవసర పరిస్థితిని తెలుసుకున్న కేసీఆర్ రాత్రికిరాత్రే పదుల సంఖ్యలో బోట్లు, రెండు హెలికాప్టర్లను అక్కడికి పంపించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర, అప్పటి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాలను అప్రమత్తం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక పోలీసులను ఆగమేఘాలపై అక్కడికి పంపించారు. ప్రాణాలకు తెగించి మరీ వరదలో కొట్టుకుపోతున్న, నీళ్లల్లో చిక్కుకున్న, చెట్టు, పుట్టలను పట్టుకొని వేలాడుతున్న వెయ్యి మందికి పైగా ప్రజలను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించారు. అక్కడే వారికి మూడు పూటలా భోజనం ఏర్పాటు చేయించారు. మరుసటి రోజు ఉదయం వరద ఉధృతి తగ్గాక జిల్లా మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ అక్కడే మకాం వేశారు. కొట్టుకుపోయిన రోడ్లను 48 గంటల్లోగా బాగు చేసి రాకపోకలకు మార్గం సుగమం చేశారు. కరెంట్ స్తంభాలను నిలబెట్టి విద్యుత్తు సరఫరా పునరుద్ధరించారు. ఫైరింజన్లు తెప్పించి ఇండ్లల్లో పేరుకుపోయిన బురదను శుభ్రం చేయించారు. ఆ తర్వాత ప్రభుత్వం తరఫున ప్రతి ఇంటికి రూ.10 వేల తక్షణ సాయాన్ని కేసీఆర్ సర్కార్ అందించింది. ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, మూడు



నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, బట్టలు, ఇతర వసతులు కల్పించి సొంతిళ్లకు పంపించింది. వైద్య శిబిరం ఏర్పాటు చేసి, అందరికీ వైద్యం అందించింది. ఇదీ నాడు వరదలు వచ్చినప్పుడు కేసీఆర్ సర్కార్ స్పందించిన తీరు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ ఏం చేస్తున్నది? గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలు నీటమునిగాయి. మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణ అతలాకుతలమవుతున్నది. కామారెడ్డి, మెదక్,సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలు గజగజ వణుకుతున్నాయి. జిల్లాలు జిల్లాలే నీటమునిగాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. వంతెనలు తెగిపోయాయి. ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డిలో మొదటి అంతస్తు వరకు వరద ముంచెత్తింది. ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడిపారు. నీరోను మించిపోయిన సీఎం రేవంత్‌రెడ్డికి ఇవేమీ పట్టవు. జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లోనే కాలక్షేపం చేసిన ఆయన ప్రజలను వరదకు వదిలేశారు. చస్తే చావండి అన్నట్టుగా వ్యవహరించారు. రాష్ట్రంలో గత వారం రోజులనుంచి వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కానీ, మతిలేని సర్కార్ మొద్దు నిద్ర వీడలేదు. కనీసం ఒక్కసారైనా సమీక్షించలేదు. 2 కిలోమీటర్ల దూరానికి కూడా హెలికాప్టర్లు వాడే ప్రజాప్రభుత్వంలోని మంత్రులకు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు మాత్రం హెలికాప్టర్లు దొరకలేదు. హెలికాప్టర్లు సమయానికి అందుబాటులో ఉంచి ఉంటే నలుగురి నిండు ప్రాణాలు బలయ్యేవి కావు. మరో ఆరుగురు గల్లంతయ్యేవారు కాదు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు మూటలు ముట్టజెప్పే 'ముఖ్య'నేత ఈ సారి ఏకంగా రాష్ట్ర సర్కారు వాడే హెలికాప్టర్‌ను బీహార్ ఎన్నికల కోసం వాళ్ల కాళ్ల కాడ పెట్టారు. అందుకే రాష్ట్రంలో వరద బాధితులను రక్షించేందుకు గాలిమోటరు గాల్లో ఎగరలేదు. రాష్ట్రం వరదల్లో మునుగుతుం టే, ముఖ్యమంత్రికి మాత్రం కమీషన్ల మూసీ సుం దరీకరణపై మనసు మళ్లింది. స్పోర్ట్స్ పాలసీ ముద్దయ్యింది. నెల రోజుల క్రితం కూడా హైదరాబాద్ ను వరద ముంచెత్తుతుంటే, ప్రక్షాళన పేరిట మూ సీలోనే ఆయన మునిగితేలిన విషయం తెలిసిందే. వరదలో మునిగిన ప్రాంతాలను సీఎం మాత్రమే కాదు, కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పట్టించుకోలేదు. ఏ ఒక్కరూ ఆ ప్రాంతాల దరిదాపుల్లోకి పోలేదు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదు. వరద ముంపు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించలేదు. ఇలా అన్నింటా ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. కానీ, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కేటీఆర్ మాత్రం తన బాధ్యతను మర్చిపోలేదు. వరదల సమయంలో ఎలా వ్యవహరించాలో, ఏ విధంగా బాధితులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చాలో తెలిసిన ఆయన మరోసారి ప్రజలు ఆదుకున్నారు. వరద గురించి తెలుసుకున్న ఆయన వెంటనే బీఆర్ఎస్ శ్రేణులను అప్రమత్తం చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆయన కూడా స్వయంగా సిరిసిల్ల జిల్లాతో పాటు వివిధ ముంపు ప్రాంతాలను సందర్శించారు. బాధితులను పరామర్శించారు. వరద మిగిల్చిన నష్టాన్ని ప్రభుత్వానికి తెలిసేలా చేశారు. గతంలో వర్షాలకు గోదావరి తీవ్ర ఉగ్రరూపం దాల్చడంతో చెన్నూరు దగ్గర ఇద్దరు వ్యక్తులు వరదలో ఇరుకున్న విషయం తెలుసుకున్న నాటి చెన్నూరు శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ వెంటనే స్పందించి, ఆర్మీ హెలికాప్టర్‌ను తెప్పించి వారిని కాపాడారు. గతంలో ఎప్పుడూ వర్ష సూచన ఉన్న కూడా హైదరాబాద్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి స్వయంగా అర్ధరాత్రి వరకు పరిస్థితిని సమీక్షించే వారు. దానికి ప్రత్యక్ష సాక్షిని నేనే. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు మనోధైర్యం

## వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారు....




అక్షర విజేత రావులపాలెం : సిద్ధి బుద్ధి ప్రదాత అయిన శ్రీ గణేశుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆకాంక్ష వ్యక్తం చేశారు డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలోని శనివారం రజకుల వీధి లో సిద్ధంశెట్టి సురేష్ నిర్వహించిన గణపతి హెూమం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. హెూమంలో పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పోతంశెట్టి రామిరెడ్డి పార్క్ వద్ద నూతనంగా నిర్మించిన గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జక్కంపూడి వారి వీధిలో ఏర్పాటుచేసిన వినాయక మండపం, ఆకులమ్మ ఆలయం వద్ద మేదరి సంఘం వారు ఏర్పాటుచేసిన మండపం, కొత్త కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు,జక్కంపూడి వెంకటస్వామి,నందం సత్యనారాయణ,కొప్పిశెట్టి ప్రసాద్,జక్కంపూడి బాలాజీ, సాధనల శ్రీను,కోట వెంకటేశ్వరరావు, పసుపులేటి రాధాకృష్ణ,బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట నివాసి నిహాల్ కు శ్రీకాకుళం రిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : అనకాపల్లి జిల్లా పాయకరావుపేట పట్టణానికి చెందిన గోడత తబిత నిహాల్ ఈ ఏడాది మే నెలలో జరిగిన నీట్ (మెడిసిన్ జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష) పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి శ్రీకాకుళం రిమ్స్ వైద్య కళాశాలలోఎంబిబిఎస్ (మెడిసిన్) సీటు సాధించారు. ఈ ఏడాది నీట్ రాసిన విద్యార్థుల్లో పాయకరావుపేట నుంచి తబిత నిహాల్ మాత్రమే అర్హత పొంది రిమ్స్ ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడిసిన్ సీటు సాధించి సత్తా చాటారు.పట్టణంలోని సాయి నగర్ కు చెందిన గోడత తబిత నిహాల్ పట్టణంలోని కనొస్సా ఇంగ్లీషు మీడియం స్కూల్లో 10 వ తరగతి విద్యాభ్యాసం సాగించి 600 మార్కులకు 600 సాధించి రికార్డు సృష్టించారు.తుని పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివిన నహాల్ 1000 మార్కులకు 978 మార్కులు లభించగా ఆ కళాశాల ద్వితీయ ర్యాంక్ సాధించారు. ఆ తర్వాత నిహాల్ డాక్టర్ అవ్వాలనే పట్టుదలతో గాజువాకలోని ఆకాష్ కళాశాలలో కోచింగ్ తీసుకున్నారు. ఎలాగైనా మెడిసిన్ సీటు సాధించాలన్న గట్టి పట్టుదలతో ముందుకు సాగిన చదువుల తల్లి నిహాల్ ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన నీట్ లో 4623 ర్యాంకు సాధించారు.రాష్ట్ర ర్యాంకు విషయానికి వస్తే నిహాల్ ఆంధ్రప్రదేశ్ లో 5 వేల లోపు ర్యాంక్ లభించగా ఆమెకు రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు కేటాయించారు. తబిత నిహాల్ తాతయ్య వరిగేటి చంటిబాబు మెడికల్ డిపార్ట్మెంట్ లో ఎంపిహెచ్ఈఓ గా పనిచేసి రిటైర్ అయ్యారు.అమ్మమ్మ వరిగేటి శ్యామల ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో టీచరుగా పనిచేసి రిటైర్ అయ్యారు.తల్లి వరిగేటి కృష్ణ ప్రభ ప్రస్తుతం మంగవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో మ్యాథ్స్ ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు. అహర్నిశలు కష్టపడి చదివి శ్రీకాకుళం రిమ్స్ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన తబిత నిహాల్ ను ఆమె తల్లిదండ్రులు, మేనమామలు వరిగేటి చంద్రశేఖర్,వరిగేటి శ్రీకాంత్ సురేష్ (హెల్త్ డిపార్ట్ మెంట్), కుటుంబ సభ్యులు సహా సమీప బంధువులు, స్నేహితులు తదితరులు అభినందించారు.

## సెయింట్ పీటర్స్ అండ్ పాల్ హై స్కూల్ నందు ఫోక్సో చట్టాలు, సైబర్ నేరాల మీద అవగాహన.



అక్షర విజేత జీలుగుమిల్లి : జీలుగుమిల్లి మండలం దర్భగూడెం లోని సెయింట్ పీటర్స్ అండ్ పౌల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూలు లో శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి ఎస్ఐ వి.కాంతి కుమార్ పాల్గొని విద్యార్థులకు పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల ప్రమాదాలు గురించి అవగాహన కల్పించారు. చిన్నారుల రక్షణ చట్టాల ప్రాముఖ్యతతో పాటు, ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడగగా, అధికారులు సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో అవగాహన పెంచి సమాజానికి మేలు చేస్తాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## సెప్టెంబర్ 06న జరిగే దళిత మహిళా సదస్సు ను జయప్రదం చేయండి

**యం డి ఆనంద్ బాబు**

**కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**



అక్షర విజేత మంత్రాలయం : దళిత మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హింసకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 6న మంత్రాలయం మండల కేంద్రంలో జరిగే దళిత మహిళ సదస్సులు జయప్రదం చేయండి అని కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు, జిల్లా సహాయ కార్యదర్శులు డి విజయమ్మ, హెచ్ జయరాజు పిలుపునిచ్చారు. శనివారం మంత్రాలయం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు సురేష్ అధ్యక్షతన కేవీపీఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ జిల్లాలో దళితులపై రోజురోజుకు దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. ఆధిపత్య వర్గాల భూమిని కొన్నదనే ఆక్కసుతో ఏకంగా ఆదోని మండలం నాగనాథహళ్లి గ్రామంలో దళిత మహిళను పట్టపగలు ట్రాక్టర్ తో గుద్ది చంపారన్నారు. పెద్ద కడుబూరు మండలం, కల్లుకుంట గ్రామంలో కొడుకు కులాంతర వివాహం చేసుకున్నాడు అన్న కారణంతో వెలివేశారు. తన పొలం బీడు పడుతుందని పొలం పని కోసం రాత్రి ఇంటికి వచ్చిన మహిళను జుట్టు పట్టుకుని ఈడ్చుకుని వచ్చి కరెంటు స్తంభానికి కట్టి కరెంటు తీసి బట్టలూడదీసి కొట్టిన అమానవీయ చరిత్ర జిల్లాలో జరిగిందన్నారు. ఇలాంటి ఘటనలపై దళిత మహిళల్లో మరింత చైతన్యాన్ని కూడగట్టడం కోసం నిర్వహించబోయే మండల సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. మండల కమిటీ సమావేశంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి అంజి, మాజీ మండల కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు మారెప్ప, వీరేష్, దేవిపుత్ర, ఎలీషా, దేవా, కె వీరేష్, సి సలోమి, అర్ సి ఎలిజబెత్, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ కు అండగా లీగల్ ఎయిడ్ క్లినిక్






అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): సీనియర్ సిటిజన్స్ వారి సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలి అనే విషయంపై వారికి సలహాలు సూచనలు ఇచ్చేందుకు తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో శనివారం న్యాయ సేవ సహాయ కేంద్రాన్ని (లీగల్ ఎయిడ్ క్లినిక్)ను ఏర్పాటు చేశారు. దీనిని తాడేపల్లిగూడెం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ తమ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలి దానికి సంబంధించిన చట్టాలు, బాల్య వివాహాలు, చిన్నతనంలోనే గర్భం దాల్చితే వచ్చే అనర్థాలను కూలంకుషంగా వివరించారు. సదస్సులో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శిరి గినీడి విజయకృష్ణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. శివ రామకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ విశాలాక్షి, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆది ప్రసాదు పాల్గొన్నారు. న్యాయ సేవ సహాయ కేంద్రానికి ప్రవీణ్ ప్రకాష్ ను న్యాయవాదిగా, ఎస్ చక్రం ధర్ ను పారా లీగల్ వాలంటీర్ గా నియమించారు. వీరు ప్రతి శనివారం ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ కు అందుబాటులో ఉంటారు. సదస్సులో పలువురు న్యాయవాదులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

**జిల్లా పరిషత్ హైస్కూల్లో.....**

తేతలి సత్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ సివిల్ జడ్జి కే మాధవి న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలను వివరించారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శిరి గినీడి విజయకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ విశాలాక్షి, వీకర్స్ కాలనీ పి హెచ్ సి వైద్యులు డాక్టర్ శ్రావ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పట్టణ ఎస్సై వెంకటరమణ పాల్గొన్నారు.

# క్రీడల్ని, క్రీడాకారుల్ని ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రి ఎప్పుడూ ముందుంటారు ప్రత్తిపాటి




అక్షర విజేత చిలకలూరిపేట : - చంద్రబాబు రాజధానిలో నిర్మించ తలపెట్టిన స్పోర్ట్స్ సిటీ క్రీడాకారులకు వరం ప్రత్తిపాటి- 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో మంత్రి నారాలోకేశ్ నిరుద్యోగులతో పాటు, విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు ప్రత్తిపాటి- రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలు ప్రారంభించిన మాజీమంత్రి. క్రీడలన్నా..క్రీడాకారులన్నా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎంతో ఇష్టమని, వారిని ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని, గతంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జాతీయ క్రీడలను సమర్థవంతంగా నిర్వహించిన అనుభవశాలి చంద్రబాబని, ఏపీలో మరోసారి జాతీయ క్రీడల నిర్వహణపై ఆయన ఎంతో ఆసక్తిగా ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని సీ.ఆర్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలను శనివారం ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా 26 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులతో మాట్లాడిన ఆయన వారిని పేరుపేరునా అభినందించారు. క్యారమ్స్ లో జాతీయస్థాయిలో రాణించి గుర్తింపు పొందిన జనార్ధన్ రెడ్డి, కుసుమ సమీరలను సత్కరించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. రాష్ట్రస్థాయి క్యారమ్స్, చెస్, షటిల్ పోటీల నిర్వహణ ద్వారా స్థానిక సీ.ఆర్ క్లబ్ ఎంతో మంది ప్రతిభావంతులైన గ్రామీణ క్రీడాకారుల్ని దేశానికి పరిచయం చేసిందని, ప్రత్తిపాటి తెలిపారు. క్లబ్ నిర్వాహకులు ఎన్నోఏళ్ల నుంచి రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు.




**రాజధానిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం క్రీడలపై ముఖ్యమంత్రికి ఉన్న మక్కువకు నిదర్శనం**

ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారని, క్రీడాకారులంటే ఆయనకు ఎంతో మక్కువని ప్రత్తిపాటి చెప్పారు. రాజధాని అమరావతిని నవనగరాలకంగా నిర్మించాలన్న ఆయన ఆలోచన ఎంతో గొప్పదన్న ప్రత్తిపాటి, ఒక నగరంగా స్పోర్ట్స్ సిటీ నిర్మించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన క్రీడలపట్ల ఆయనకున్నమక్కువ, ప్రాధాన్యతకు నిదర్శమన్నారు. మరోసారి రాష్ట్రంలో జాతీయ క్రీడలు నిర్వహించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారన్న ప్రత్తిపాటి, ఆ దిశగా ఇప్పటికే జాతీయస్థాయి క్రీడా సంస్థలతో, కేంద్రంతో సంప్రదింపులు జరిపారన్నారు. మంత్రి నారా లోకేశ్ విద్యతో పాటు, విద్యార్థుల్లోని క్రీడాప్రతిభను వెలికితీసే దిశగా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో (మెగా డీఎస్సీ అమలు) మంత్రి లోకేశ్ నిరుద్యోగులతో పాటు, విద్యార్థులకు ఎంతో మేలు చేశారని ప్రత్తిపాటి తెలిపారు. కూటమిప్రభుత్వం ప్రతిభను ప్రోత్సహిస్తుందని, పాఠశాల, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తమకు నచ్చిన క్రీడల్లో ప్రతిభచూపి ఉన్నత స్థానాలకు ఎదగడానికి అవసరమైన సహాయసహకారాలు అందిస్తుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మక్కెన నరసింహారావు, మురకొండ మల్లిబాబు, చెరుకూరి కాంతయ్య, గద్దె వేణు, మస్తాన్ వలి, తదితరులున్నారు.

## రాష్ట్ర క్రీడా ప్రతిభా పురస్కారం కైవసం చేసుకున్న ఏఎంజి పాఠశాల




అక్షర విజేత చిలకలూరిపేట : చిలకలూరిపేట జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 2024 - 2025 విద్యా సంవత్సరంలో పాఠశాల క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏ.ఎం.జీ విద్యార్థులకు క్రీడా ప్రతిభా పురస్కారాలు దక్కాయి. 851 పాయింట్లు సాధించిన ఏ.ఎం.జీ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం, పలనాడు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పలనాడు జిల్లా విద్యాశాఖ వారు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్. చదలవాడ అరవింద బాబు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో వరుసగా మూడుసార్లు అవార్డును కైవసం చేసుకోవడం ఎంతో ఆనందించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అవార్డు తీసుకున్న క్రీడకారులను పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ, అసిస్టెంట్ డైరెక్టర్ ఉదయ భాస్కర్ మరియు హుస్సేన్ . అభినందించారు. రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు బత్తుల కరిముల్లా చౌదరి , పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్ కుమార్ , గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి రవి , బాపట్ల జిల్లా గేమ్స్ కార్యదర్శి కరీముల్లా గుంటూరు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాస్ , కార్యదర్శి చుక్క కొండయ్య, మాజీ అధ్యక్షులు వినయ్ కుమార్ , పాలనాడు జిల్లా వ్యాయమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు స్వర్ణరాజు మరియు కార్యదర్శి ఖాదర్ మస్తాన్ విద్యతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తున్న ఏ. ఎం.జి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్అరుణ్ కుమార్ కంటి మహంతి నీ, ప్రధానోపాధ్యాయులు కృపాదానంనీ, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు రాజేష్ ను మరియు క్రీడాకారులను అభినందనలు తెలియచేయడం జరిగింది.

## లాటరీ ద్వారా దరఖాసుదారుల ఎంపిక

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (భీమవరం) 2025 - 28 సంవత్సరానికి జనరల్, గీత కులాలకు రిజర్వ్ చేసిన బార్లకు శనివారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి లాటరీ తీసి పేర్లను ప్రకటించారు. జనరల్ కేటగిరిలో 28 బార్లకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా 15 బార్లకు మాత్రమే 62 దరఖాస్తులు వచ్చాయి. 13 బార్లకు ఒక దరఖాస్తు కూడా రాలేదు. ఈరోజు బార్ల జనరల్ కేటగిరీలోని 15 బార్లకు, గీత కులాలు, ఉప కులాలకు సంబంధించి మూడు బార్లకు లాటరీ నిర్వహించారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో నాలుగు, నరసాపురం మున్సిపాలిటీ పరిధిలో రెండు, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో 4, తణుకు మున్సిపాలిటీ పరిధిలో 3 బార్లకు ఒక దరఖాస్తు కూడా రాలేదు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో గజిట్ నెంబర్.3 కు పులగం వెంకట సత్యనారాయణ, నెంబర్.6 కు తాగిత వెంకట శివుడు, నెంబర్.7 కు బందారు వినోద్, నరసాపురం మున్సిపాలిటీ పరిధిలో గజిట్ నెంబర్.9 కు మారం శ్రీనివాసరావు, పాలకొల్లు మున్సిపాలిటీ పరిధిలో గజిట్ నెంబర్.11 కు రుద్రరాజు సత్యనారాయణ రాజు, నెంబర్.12 కు మేక లక్ష్మీ నాగ సందీప్, నెంబర్.13 కు బోనం సూర్యప్రకాష్, నెంబర్.14 కు అంగర లక్ష్మీ పుష్పలత, నెంబర్.15 కు బోనం సూర్యప్రకాష్, నెంబర్.16 కు రమేష్ సింగులూరు, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో గజిట్ నెంబర్.18 కు ఆలపాటి వీర వెంకట నాగభూషణం, తణుకు మున్సిపాలిటీ పరిధిలో గజిట్ నెంబర్.22 కు పువ్వల శ్రీరాం ప్రసాద్, నెంబర్.24 కు అరవ సంపత్, నెంబర్.27 కు రెడ్డి వీర వెంకటరత్నం, నెంబర్.28 కు రామాయణం జగదీశ్వరరావు లను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసి బార్లను కేటాయించారు. గీత కులాలు, ఉప కులాలకు సంబంధించి జిల్లాకు మూడు బార్లను కేటాయించగా భీమవరం మున్సిపాలిటీ, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ శెట్టి బలిజ కులస్తులకు, పాలకొల్లు మున్సిపాలిటీ గౌడ కులస్తులకు గతంలో నిర్వహించిన లాటరీ ద్వారా కేటాయించారు. ఈరోజు నిర్వహించిన బార్ల కేటాయింపులో భీమవరం మున్సిపాలిటీ గెజిట్ నెంబర్.1 కు శెట్టిబలిజ కులస్తులు గుత్తుల సత్యనారాయణ, నెంబర్.2 కు గౌడ కులస్తులు మేక కోటేశ్వర సిద్ధాంతి, నంబర్.3 కు శెట్టిబలిజ కులస్తులు గుబ్బల వనజ లను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి ప్రభు కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లు ప్రసాద్ రెడ్డి, అజయ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, బలరామరాజు, ఎం.శ్రీనివాసరావు, రాంబాబు, మణికంఠ రెడ్డి, స్వరాజ్య లక్ష్మి, పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ డివిజనల్ ట్రిబ్యునల్ ఏర్పాటు



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో ( తాడేపల్లిగూడెం): తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి రెవిన్యూ డివిజనల్ ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేశారు. దీనికి ఆర్డిఓ చైర్మన్ గా మరో ముగ్గురు సభ్యులుగా ఉంటారు. కన్సిలియేషన్ అధికారులు కోటికెలపూడి చిట్టి వెంకయ్య, ఎండి ముస్తాఫా, వంగపండు రామ్మోహన్రావు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అద్దాల నాగసూర్య సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు బాలకృష్ణ ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ డివిజనల్ ట్రిబ్యునల్ ఏర్పాటుపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల సమస్యల పట్ల ఆర్డిఓ పలు సూచనలు చేశారు. ప్రతి వారం ఈ ట్రిబ్యునల్ పనిచేస్తుందన్నారు.

## కలెక్టర్ పి. అరుణ్ బాబు తో కలిసి ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్





అక్షర విజేత పల్నాడు జిల్లా : నరసరావుపేట పట్టణంలోని మల్లమ్మ సెంటర్ నందు గల శ్రీనివాస తిరుమల ఫర్టిలైజర్స్ షాపు నందు కలెక్టర్ మరియు ఎస్పీ స్వయంగా వెళ్లి తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్స్, ఇన్వాయిస్ లు పరిశీలించడమైనది. యూరియా భౌతిక నిల్వలు వ్యత్యాసం ఉన్నందున 108 బస్తాలకు అమ్మకాలను నిలుపుదల చేయడమైనది. ఎరువుల డీలర్ వద్ద వారు అమ్మకం జరిపిన రైతుల యొక్క అడ్రస్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని, ఎరువులను అధిక ధరలకు విక్రయించిన,ఇతర రాష్ట్రాలకు అమ్మకం జరిపిన సంబంధిత డీలర్ పై ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు,పల్నాడు జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు తో పాటు నరసరావు పేట ఆర్డీవో/శ్రీమతి కె.మధులత , నరసరావు పేట ఎమ్మార్వో కె.గోపాల్ రావు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ కె.చంద్రశేఖర్, ఏవో సి హెచ్.ఆదినారాయణ మరియు మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి పాల్గొన్నారు.

## అమ్మాజిపేట సచివాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన......

### ప్రభుత్వ విప్ దివ్య.




అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం పట్టణ సుందరీకీకరణతో పాటు లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలు కోరుకునే సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వ విఫ్ యనమల దివ్య కు జన నీరాజనాలు పడుతున్నారు. ఇవాళ పట్టణంలోని 6 నుంచి పదో వార్డులకు సంబందించి అమ్మాజీపేట సచివాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా శాంతిభద్రతల గురించి ఎమ్మెల్యే ప్రస్తావించగా అంతా స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొందని ప్రశాంతతకు నిలయంగా సుపరిపాలన అందుతుందని ప్రజలు బదులిచ్చారు అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది.సామాజిక సమస్యలతో పాటు ప్రజల వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే యనమల దివ్య వినతులను స్వీకరించారు.సంబందిత అధికారులకు ప్రజా వినతులను అందజేసిన ఆమె సత్వర పరిష్కారం చూపించాలని ఆదేశించారు.ప్రజాదర్బార్ కు వచ్చిన సమస్యలపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ అధికారులను జవాబుదారీ చేస్తున్నామన్నారు.అనంతరం మీడియాతో యనమల దివ్య మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరించినప్పట్నుంచీ పట్టణంలో సుమారు 40 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని ఇప్పటికే కొన్ని పనులు పూర్తికాగా మరికొన్ని పనులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.శానిటేషన్ మెరుగుదలకు 70 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.డపింగ్ యార్డు కోసం రెండున్నర ఎకరాల భూసేకరణకు కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారన్నారు.తుని పట్టణాభివృద్ధి లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ భాగస్వామ్యంతో అండర్ పాస్,అండర్ డ్రైనేజ్ లు చేపడతామన్నారు.నియోజక వర్గ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని నర్సింగ్ కాలేజ్ తో పాటు మరికొన్ని పథకాలను సాధించి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ,మల్ల గణేష్, చైర్ పర్సన్ నార్ల భువన సుందరి రత్నాజీ, టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, గాంధీ సత్రం చైర్మన్ కుండల రామకృష్ణ పాలక వర్గ సభ్యులు దంతులూరి శివరామకృష్ణ రాజు,కోడూరి శివ సురేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దేపల్లి జానకీ బాలాజీ,సాపిరెడ్డి రాంబాబు, పరవాడ తాత బాబు,కౌన్సిలర్లు వాసంశెట్టి శ్రీను,మంతిన గోవిందరాజులు,సూరిశెట్టి సుభద్రా దేవి,మొల్లేటి ప్రభావతి,కుక్కడపు బాలాజీ దంతులూరి శ్రీనివాసరాజు, అల్లు రాజు, మామిడి దాసు,కర్రి శివ,దేశశెట్టి సత్తిబాబు, దండెం నాగు,చొప్పా సత్యనారాయణ,చందక భాస్కర రావు,గొర్ల సాయిబాబా, పాలిక శ్రీ ను,పూడి సత్యవేణి, ,తిరుమలనీడి చిన్న,ఏనుగుల నారాయణరావు,తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఎగ్ కార్పొరేషన్ కమిటీని ప్రారంభించిన ప్రభుత్వ విప్ దివ్య.



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం పథకమేదయినా ప్రజారోగ్యమే పరమావధిగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రచయిస్తుంది. సరసమైన ధరలకు పోషక విలువ కలిగిన కోడిగుడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటు కొంతమందికి స్వయం ఉపాధి కల్పించే మరో బృహత్తర పథకం ప్రారంభమైంది. నేషనల్ ఎగ్ కార్పోరేషన్ కమటి సౌజన్యంతో ఈపథకాన్ని అమలు చేస్తున్నారు.ఒక్కో గ్రామంలో ఒక లబ్దిదారుడికి 52 వేలు విలువ చేసే ఎగ్ కార్ట్ ను అందజేస్తారు.ప్రభుత్వ విఫ్ యనమల దివ్య కృషితో ఈపథకం తుని మండలానికి మంజూరు యింది.ఈనేపథ్యంలో మహిళా సమఖ్య ఆధ్వర్యంలో హంసవరం పైలట్ ప్రాజెక్టుగా ఎంపికయింది.ఇందులో భాగంగా ఇవాళ తుని పట్టణ పర్యటనకు వచ్చిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అమ్మాజీపేట్లో ఎగ్ కార్ట్ ను ప్రారంభించి,హంసవరానికి చెందిన వృద్ధ దంపతులకు అందజేసారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ ప్రజాఅవసరాలకు తగ్గట్టుగా కూటమి ప్రభుత్వం సరికొత్త ఆలోచనలతో జనరంజక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి,అరిగెల నర్సింహమూర్తి తోపాటు మండల నాయకులు తమరాన సత్యనారాయణ, తమరాన రామకృష్ణ,పోతల రాంబాబు,జక్కాన రాము నాయుడు,సుర్ల బోడయ్య,అవుగడ్డ వెంకటరమణ, ఏపీఎం వై.సత్తిబాబు,హంసవరం గ్రామాధ్యక్షుడు కాలిబోయిన గంగారావు, కాలిపోయిన దుర్గారావు ,తలపంటి రాంబాబు, అమలాపురం సత్యనారాయణ, డాక్టర్ విజయ్, కిల్లాడ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## యనమలతో సమావేశమైన మహిళ ఎమ్మెల్యే లు..



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం టిడిపి కార్యాలయం తేటగుంట లో తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడితో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, తుని ఎమ్మెల్యే యనమల దివ్య సమావేశమై య్యారు.ఇవాళ తేటగుంట క్యాంప్ కార్యాలయంలో యనమలతో సమావేశమైన మహిళా ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు సమావేశంలో తుని మండల టీడీపీ అధ్యక్షుడు చిరంజీవికి అబ్బాయి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, సీనియర్ నేతలు ఇనుగంటి సత్యనారాయణ, దంతులూరి చిరంజీవి రాజు , అంకంరెడ్డి బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు .

## పుతిన్‌ను కలవడానికి ముందు, ప్రధాని మోదీతో జెలెన్‌స్కీ ఫోన్ కాల్.. యుద్ధం ఆగేనా?



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం చుట్టూ ఉన్న తాజా పరిస్థితిపై చర్చించారని భారత ప్రధానమంత్రి కార్యాలయం శనివారం (ఆగస్టు 30) సాయంత్రం ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో వాషింగ్టన్‌లో ఇటీవల జరిపిన చర్చల గురించి ప్రధాని మోదీకి తెలియజేసినట్లు జెలెన్‌స్కీ తెలిపారు.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలవడానికి ముందు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం (ఆగస్టు 30 ) ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీతో మాట్లాడారు. ఆగస్టులో ఇద్దరు నాయకుల మధ్య జరిగిన రెండవ టెలిఫోన్ సంభాషణ ఇది. జెలెన్‌స్కీతో జరిగిన సంభాషణ గురించి ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. ఉక్రెయిన్ నాయకుడి పిలుపునకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి పునరుద్ధరణకు భారతదేశం మద్దతును పునరుద్ఘాటించారు. చైనాలో జరిగే షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి టియాంజిన్‌లో జెలెన్‌స్కీ ప్రత్యర్థి, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని మోదీ చర్చలు జరపడానికి ఒక రోజు ముందు ఇద్దరు నాయకుల మధ్య టెలిఫోన్ సంభాషణ జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీతో టెలిఫోన్‌లో మాట్లాడారని, ఉక్రెయిన్‌కు సంబంధించిన ఇటీవలి పరిణామాలపై అధ్యక్షుడు జెలెన్‌స్కీ తన దృక్పథాన్ని పంచుకున్నారని పీఎంవో తన ప్రకటనలో తెలిపింది.“ప్రస్తుత సంఘర్షణ, దాని మానవీయ కోణం, శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి చేసే ప్రయత్నాలపై అభిప్రాయాలను పంచుకున్నాము. ఈ దిశలో అన్ని ప్రయత్నాలకు భారతదేశం పూర్తిగా మద్దతు ఇస్తుంది” అని ప్రధాన మంత్రి మోదీ సామాజిక మీడియా %శ%లో ఒక పోస్ట్‌లో రాశారు. చైనాలో జరిగిన %జు% శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశానికి ఒక రోజు ముందు ఈ సంభాషణ జరిగడం విశేషం. భారతదేశం-ఉక్రెయిన్ ద్వైపాక్షిక భాగస్వామ్యంలో పురోగతిని కూడా ప్రధాని మోదీ, జెలెన్‌స్కీ సమీక్షించారు. “పరస్పర ఆసక్తి ఉన్న అన్ని రంగాలలో సహకారాన్ని మరింత పెంచుకునే మార్గాలను వారు చర్చించారు. మరోసారి రెండు దేశాల సంబంధాలు కొనసాగించాలని అంగీకరించారు. అంతకు ముందు ఆగస్టు 11న ప్రధాని మోదీ, వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. యూరోపియన్ నాయకుల భాగస్వామ్యంతో వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి ప్రధాని మోదీకి తెలియజేసినట్లు జెలెన్‌స్కీ సామాజిక మీడియా %శ%లో రాశారు. ఇది ఉపయోగకరమైన, ముఖ్యమైన సంభాషణ, ఇది నిజమైన శాంతిని ఎలా సాధించాలనే దానిపై భాగస్వాముల మధ్య ఉమ్మడి దృక్పథాన్ని వెల్లడించింది. రష్యా అధిపతితో సమావేశానికి ఉక్రెయిన్ తన సంసిద్ధతను ధృవీకరించింది అని జెలెన్‌స్కీ అన్నారు. దాదాపు రెండు వారాలు గడిచిపోయాయని, ఈ సమయంలో రష్యా దౌత్యానికి సిద్ధమవ్వాల్సి ఉండగా, మాస్కో ఎటువంటి సానుకూల సంకేతాలను ఇవ్వలేదని, పౌర లక్ష్యాలపై ఖండించదగిన దాడులను మాత్రమే చేసి, డజన్ల కొద్దీ ప్రజలను చంపిందని ఆయన రాశారు. బాధితుల కుటుంబాలకు, ప్రియమైనవారికి ప్రధానమంత్రి తన సంతాపాన్ని తెలిపినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశానికి ముందు మేము మా వైఖరిని సమన్వయం చేసుకున్నామని జెలెన్‌స్కీ రాశారు. ఈ యుద్ధం తక్షణ కాల్పుల విరమణ, అవసరమైన శాంతితో ముగియాలి, ప్రతి ఒక్కరూ ఈ వైఖరిని అర్థం చేసుకుంటారు. మద్దతు ఇస్తారు. మన నగరాలు, సమాజాలు నిరంతరం దాడులకు గురవుతున్నప్పుడు శాంతి గురించి అర్థవంతంగా మాట్లాడటం అసాధ్యం. శిఖరాగ్ర సమావేశాల సందర్భంగా రష్యా, ఇతర నాయకులకు అవసరమైన ప్రయత్నాలు చేయడానికి, తగిన సంకేతాలను ఇవ్వడానికి భారతదేశం సిద్ధంగా ఉన్నందుకు ధన్యవాదాలు అని జెలెన్‌స్కీ తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాలు, పరస్పర సందర్శనలకు సన్నాహాలు, ఉమ్మడి అంతర్-ప్రభుత్వ కమిషన్ సమావేశం నిర్వహించడం గురించి మేము చర్చించామని ఆయన రాశారు. ఇందులో మనం గ్రహించగల అవకాశాలు ఉన్నాయి. సమీప భవిష్యత్తులో ప్రధానమంత్రిని కలవడానికి జెలెన్‌స్కీ సంసిద్ధత వ్యక్తం చేశారు. ఇదిలావుంటే, రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఇటీవల ప్రధాని మోదీకి ఫోన్ చేసి, అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సమావేశం గురించి తన అభిప్రాయాలను పంచుకున్నారు. రష్యా-ఉక్రెయిన్ వివాదంపై కాల్పుల విరమణపై చర్చించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆగస్టు 15న అలాస్కాలో సమావేశమైన సంగతి తెలిసిందే.

## రైతు బజార్లో ఉల్లి విక్రయాలు

### అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): కర్నూల్ నుంచి వచ్చిన ఉల్లిపాయలను రైతు బజార్లలో విక్రయించాలని వాటికి కనీస మద్దతు ధర వచ్చేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాడేపల్లిగూడెంలోని బ్రహ్మానంద రెడ్డి మార్కెట్ ను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కర్నూల్ నుండి వచ్చిన ఉల్లిపాయలను పరిశీలించారు. కన్నులు రైతులు ఉల్లిపాయలు కనీస మద్దతు ధర రావడంలేదని మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు అన్నారు. ఈ విషయమై వ్యాపారస్తులు రైతులతో ఆయన మాట్లాడారు. కన్ను నుండి వచ్చిన ఉల్లిపాయలకు ధర తక్కువగా ఉండటానికి కారణం ఏమిటి అని గిట్టుబాటు ధర ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు





వలన ఉల్లిపాయలు తడిచిపోయి పాడవడంతో ఎవరు కొనుగోలు చేయక ధర పడిపోయిందని వారు వివరించారు. కర్నూలు రైతులకు కనీస మద్దతు ధరకేలా చూడాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

### బాదంపూడి చెక్ పోస్ట్ తనిఖీ

తాడేపల్లిగూడెం మండలం బాదంపూడి మార్కెట్ యార్డ్ చెక్ పోస్ట్ ను జాయింట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. చెక్ పోస్ట్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతిరోజు కర్నూలు నుండి ఎన్ని వాహనములు వస్తుంటాయి, ఎంత సరుకు వస్తుంది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు కర్నూలు నుండి వచ్చే ఉల్లి వాహనములు అన్నియు కూడా మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలని సూపర్వైజర్ ను ఆదేశించారు. కర్నూలు ఉల్లి పంట రైతులకు నష్టం రాకుండా కనీస మద్దతు ధర వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్డిఓ కతీఫ్ కౌసర్ భానో, మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ పి.పాపారావు, జిల్లా మార్కెటింగ్ ఏడి కె.సునీల్ కుమార్, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, బ్రహ్మానంద రెడ్డి రైతు మార్కెట్ సెక్రటరీ గౌతు భాషా, బాదంపూడి చెక్ పోస్ట్ సూపర్వైజర్ కిషోర్, ఉల్లి రైతులు, వ్యాపారస్తులు, ఉన్నారు.

## ఘనంగా అస్మిత యోగాసన మహిళ విభాగం లీగ్ పోటీలు

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం అస్మిత యోగాసన ఉమెన్ సిటీ లీగ్ 2025 26 పోటీలు తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ , యోగాసన భారత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో 18 ఏళ్ల లోపు మహిళలు ఇండివిడ్యుల్ ఫార్వర్డ్ బెండింగ్, 18 ఏళ్ల పైబడిన మహిళలు ఫార్వర్డ్ బెండింగ్ అనే రెండు విభాగాలలో 250 మంది స్త్రీలు పాల్గొన్నారు. పోటీలను శ్రీ వాసవి జిఎంఆర్ జూనియర్ మరియు డిగ్రీ బి.ఎడ్ కాలేజీ యాజమాన్యం వెన్యూ పార్ట్నర్ గా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యోగాసన స్పోర్ట్స్ అథారిటీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు ఏ. రాధిక మాట్లాడుతూ అరా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామకృష్ణ చే పోటీలు నిర్వహించడం హర్షనీయమన్నారు. యోగ అనేది ఒక అందమైన శిల్పి ఒక శిల్పాన్ని తన చేతితో ఎలా అందంగా రూపుదిద్దుతాడో అలానే యోగాసనాలు ద్వారా మన ఫిజికల్ ఫిట్నెస్ ని అంత అందంగా మార్చుకోవచ్చన్నారు. ఆడవాళ్లు అన్ని రంగాల్లో ముందుకు దూసుకు వెళుతున్నారని యోగాలో కూడా మహిళలు మరింత ముందుకు దూసుకు వెళ్లి తమ ఆరోగ్యాన్ని తద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సిటి లీగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ అవకాశం మన తాడేపల్లిగూడెంకు రావడం అదృష్టమన్నారు. రోజు యోగాసనాలు చేస్తే లక్షల కన్నా విలువైన ఆరోగ్యాన్ని యోగ ద్వార సొంతం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జిఎంఆర్ విద్యా సంస్థల అధినేత లక్ష్మీనారాయణ, కాంపిటీషన్ డైరెక్టర్ సిహెచ్ సుధా దేవి , లీగ్ మేనేజర్ సిహెచ్ అంబిక, వైఎస్ ఏ ఏ పి వెస్ట్ గోదావరి ప్రెసిడెంట్ మాధవరావు, లీగ్





నోడల్ ఆఫీసర్ టి ఉషారాణి, ఆరా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**విజేతలు...**

ట్రెడిషనల్ ఈవెంట్ 18 ఏళ్ల లోపు బాలికల విభాగంలో పాలూరి అభినందిని బంగారు పతకాన్ని, కే సాయి శిరీష రజిత పతకాన్ని, ఎల్ నిత్య తేజశ్రీ కాంస్య పతకాన్ని, 18 ఏళ్ల పై మహిళ ల విభాగంలో ఇరప అమ్మాజీ బంగారు పతకాన్ని, రజిత పతకాన్ని, ఏ మహాలక్ష్మి కాంస్య పతకాన్ని, ఫార్వర్డ్ బెండింగ్ లో పాలూరి అభినందిని బంగారు పతకాన్ని, సాయి శిరీష రజిత పతకాన్ని, పి హాసిని కాంస్య పతకాన్ని సాధించారు.

## ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు హర్షాతిరేకం వ్యక్తం...





అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం ఫ్రీ జర్నీ ఆల్ హ్యాపీ..ఇది మంచి ప్రభుత్వం...మా ప్రభుత్వం..మా కలలు సాకారం చేసిన ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ మండల కేంద్రం తొండంగిలో ఉచిత బస్ ప్రయాణం పై మహిళలు హర్షాతిరేకం వ్యక్తం చేశారు.సూపర్ సిక్స్ పథకాల వల్ల తమ ఆర్థిక వెతలు తీరాయని ఫ్రీ జర్నీ మరింత ప్రయోజనకారని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.ఇవాళ తొండంగిలో సీనియర్ నేత యనమల రాజేష్ పర్యవేక్షణలో జరిగిన ఉచిత బస్ పథకం విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపు ల సత్యప్రభ, కాకినాడ నగర మాజీ మేయర్ సుంకర పావని,చైర్ పర్సన్ నార్ల భువన సుందరి,కుసుమంచి శోభారాణి,తమరాన వరలక్ష్మీ, అద్దేపల్లి జానకీ,బడే మంగలతో కలిసి హాజరైయ్యారు.మహిళలతో కలిసి ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేసారు. మహిళలకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం చంద్రబాబుకు థ్యాంక్స్ తెలుపుతూ మహిళలు పోస్ట్ బాక్స్ లో కార్డులు వేసారు.అంతకు ముందు డ్వాక్రా సంఘాలకు 8కోట్ల 36 లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే యనమల దివ్య అందజేసారు.ఈసందర్బంగా యనమల దివ్య మాట్లాడుతూ యువసారధి నారా లోకేష్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం మహిళాసాధికారతకు అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి, తొండంగి మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు, ఇనుగంటి సత్యనారాయణ,మోతుకూరి వెంకటేష్ చొక్కా కాశీ,అరిగెల నర్సింహమూర్తి ,జిల్లా మత్స్య కారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోడా వెంకటరమణ,పంపా ప్రాజెక్ట్ చైర్మెన్ బైరవర్జుల చందు,నరహర శెట్టి సూర్యప్రకాష్,కొయ్యా మల్లేష్ కొయ్యా కేశవ్, కొయ్యా సూరిబాబు, బంటుపల్లి అన్వేష్ దూలం మురళి, కాలిపోయిన చంద్రరావు, బెండపూడి నాయుడు నేమాల కృష్ణ,పక్కుర్తి వంశీకృష్ణ, సారిపల్లి బాబూరావు,నేమాల విజయ్, చొక్కా మహంకాళి యనమల గోవిందరాజులు,పేకేటి దార కొండ, అంగుళూరి సుధాకర్, సోమాల ప్రసాద్,దడాల విజయ్ పక్కుర్తి నూకరాజు,పేకేటి యతిమాని,పేకేటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో కృష్ణా నది నీళ్లకు జల హారతి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు




అక్షర విజేత కుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం మండలం, పరమసముద్రం గ్రామంలోని కృష్ణ నది జల నీరుకు హారతి ఇచ్చి శనివారం హంద్రీనీవా జలాలను కుప్పంకు విడుదల చేశారు. అనంతరం జల నీరుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరమసముద్రం గ్రామ సమీపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో ప్రసంగించారు. ఆ సభకు జనం భారీగా తరలివచ్చారు. కృష్ణ జలాలను కుప్పానికి తీసుకువచ్చిన చంద్రబాబుకు కుప్పం ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరమసముద్రంలోని బహిరంగ సభకు సుమారు 12 వేల మందికి సరిపడేలా బహిరంగ సభ వద్ద ఏర్పాట్లు చేశారు. సభ ప్రాంగణమంతా జనసంద్రంగా మారింది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పంలో మహిళా ఇండస్ట్రియల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. హంద్రీనీవా జలాలకు జల హారతి ఇచ్చిన అనంతరం హంద్రీనీవా స్తూపంతో పాటు మహిళా ఇండస్ట్రియల్ పార్క్, మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, ఎంపీ ప్రసాద్ రావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విచక్షణ కోల్పోయిన అభిమానం



ఒకప్పుడు అభిమానం అనేది ఆదరణ, ప్రేమ, గౌరవభావాలతో ఉండేది. కానీ, ఇప్పుడు అది తన పరిధులు, పరిమితులను దాటి మానసిక రోగంగా మారింది. విచక్షణ కోల్పోయి ప్రాణాల మీదికి తెచ్చే ఫ్యానిజంగా రూపాంతరం చెందింది. మన దేశంలో ఇటీవల జరిగిన కొన్ని దురదృష్టకర ఘటనలే అందుకు తార్కాణం. కొన్ని నెలల కిందట హైదరాబాద్‌లోని ఓ సినిమా థియేటర్‌లో నటులను చూసేందుకు వేల మంది అభిమానులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఓ మహిళ మరణించింది. ఆమె కుమారుడు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. సెలబ్రిటీలను చూసేందుకు జనం ఎగబడటం, థియేటర్ యాజమాన్యం సరైన భద్రతాచర్యలు చేపట్టకపోవడం, ప్రభుత్వ యంత్రాంగ నిర్లక్ష్యం ఫలితంగా ఓ కుటుంబం ఛిన్నాభిన్నమైంది. తాజాగా బెంగళూరులో లక్షల మంది పాల్గొన్న క్రికెట్ విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 11 మంది మరణించారు. తమ అభిమాన టీం గెలిచిన ఆనందాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వెళ్లిన 50 మందికి పైగా గాయపడ్డారు. ఇలాంటి దుర్ఘటనల్లో తప్పెవరిది? గుడ్డిగా సెలబ్రిటీలను ఆరాధించే అభిమానులదా? భద్రతా చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వ యంత్రాంగాలదా? కార్యక్రమాలు నిర్వహించే ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలదా? తప్పెవరిదైనా కావచ్చు.. చాలా మంది ఫ్యానిజానికి బానిసై తమ వ్యక్తిత్వాన్ని, వ్యక్తిగత జీవితాన్ని కోల్పోతున్నారు. 'నేను ఎవరు?' అనే ప్రశ్నకు 'ఫలానా సెలబ్రిటీ అభిమాని' అని చెప్పుకొనేందుకు వెంపర్లాడుతున్నారు. చదువు, కెరీర్, కుటుంబ బాధ్యతల కంటే సినిమా రిలీజ్, హీరో, క్రికెట్ తదితర విషయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. సెలబ్రిటీ ట్కస్టైల్, డైలాగ్‌లు, దుస్తులు, మాట్లాడే తీరు అన్నింటినీ అనుకరిస్తూ, మరో ప్రపంచంలో బతుకుతూ తమ జీవితాన్ని పూర్తిగా మరచిపోతున్నారు. విదేశాల్లో అభిమాన సంస్కృతి ఇలా ఉండదు. వన్డే ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు కోసం అక్కడి అభిమానులు రోడ్డెక్కలేదు. న్యూజిలాండ్, అమెరికాలోనూ అంతే. అక్కడ అభిమానాన్ని ఆచరణాత్మకంగా, సమతుల్యంగా చూస్తారు. విదేశాల్లో అభిమానం ఒక అనుభవమే. కానీ, మన దేశంలో అది బానిసత్వంగా మారుతున్నది. అక్కడ సెలబ్రిటీలు కూడా దేవుళ్లలా కాదు, ప్రజల్లో ఒకరిలా మాత్రమే ఉంటారు. ఒకరిని చూసి ఊగిపోయేముందు 'నేనెందుకు హీరో కాలేను?' అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మీరు కూడా ఏదో ఒక రంగంలో మేటి కావచ్చు కదా! ఆ రంగంలో మీరెందుకు హీరో కాలేరు? వాళ్లు శ్రమించారు.. క్రికెటర్లయ్యారు. వీళ్లు కష్టపడ్డారు.. నటులయ్యారు. వాళ్లు కొత్త దారులు వెతికారు.. నాయకులయ్యారు. ప్రయత్నిస్తే మీరెందుకు సాధించలేరు? వాళ్ల విజయాలను చూసి స్ఫూర్తి పొందడంలో తప్పు లేదు. కానీ, వాళ్ల కోసం జీవితాన్ని పణంగా పెట్టడం తప్పు. అభిమానం మార్గనిర్దేశం కావాలే తప్ప, మరణం కాకూడదు. మీ జీవిత లక్ష్యాలు, మీ కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తు కోసం శ్రమించండి. మీ లక్ష్యాలు, కష్టాలు, స్వప్నాలను గౌరవించండి. యువత మారితేనే దేశం మారుతుంది.

# అదానీకి ఎల్ఐసీ పలహారం




జీవితబీమా తప్పనిసరి అనే భావన స్థిరపడిపోయిన రోజులివి. అందుకే ఇప్పుడు బీమా అనేది బిగ్ బిజినెస్ జాబితాలోకి చేరిపోయింది. ఆర్థిక సరళీకరణలు వచ్చేవరకూ బీమా రంగంలో భారతీయ జీవిత బీమా (ఎల్ఐసీ) సంస్థ ఏకచ్ఛత్రాధిపత్యం చెలాయించేది. 2000 సంవత్సరంలో ప్రైవేటు కంపెనీలను బీమాలోకి అనుమతించడంతో ఇబ్బడిముబ్బడిగా కంపెనీలు వచ్చాయి. అయినా ఎల్ఐసీదే అగ్ర స్థానం. ప్రభుత్వానికి ఎల్ఐసీ భారీగా డివిడెండ్లు, లాభాలు చెల్లించడమే కాకుండా రుణ నిర్వహణలోనూ తోడ్పడుతుంది. ఇది సంస్థ పట్ల ప్రజల నమ్మకానికి అద్దంపట్టే సంగతి. కానీ, ఇప్పుడు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఈ బంగారు బాతును తమ ప్రియమైన వాణిజ్యవేత్త అదానీ సేవకు వినియోగిస్తున్నది. పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలోని ఈ సంస్థలోకి ప్రైవేటు పెట్టుబడులను అనుమతించడం ఒక ఎత్తయితే ఇప్పుడు సంస్థ పెట్టుబడులను ప్రైవేటు కంపెనీ చేతుల్లో పెట్టడం మరొకెత్తు. అదానీ పోర్టు కంపెనీ ఇటీవల జారీచేసిన రూ.5,000 కోట్ల బాండ్లను గుండుగుత్తగా ఎల్ఐసీ కొనుగోలు చేయడంపై మార్కెట్‌లో దుమారం చెలరేగింది. ఆ బాండ్లను కొనుగోలు చేసేందుకు సంస్థాగత పెట్టుబడిదారులెవరూ ముందుకురాని ప్రతికూల పరిస్థితుల్లో ఈ నిధులను బాండ్ల పేరిట మళ్లించడం గమనార్హం. ఇది పెట్టుబడి నిర్ణయంగా కాకుండా సమస్యల సుడిగుండంలో ఉన్న సంస్థను బయటపడేసేందుకు అందిస్తున్న ఆపన్నహస్తంగా కనిపిస్తున్నది. ఇంకా సూటిగా చెప్పాలంటే ఎల్ఐసీ లోగోలోని రెండు చేతుల మధ్య ప్రాణదీపాన్ని తీసేసి అదానీ గ్రూపును పెట్టడం తప్ప మరోటి కాదు. ఎవరూ నమ్మని సంస్థను ఎల్ఐసీ మాత్రం ఎందుకు గుడ్డిగా నమ్మాలి? అదానీ గ్రూపులో ఎల్ఐసీ పెట్టుబడులు పెట్టడం ఇదే మొదటిసారి కాదు. ఈ సరికే అవి రూ.60 వేల కోట్లు దాటాయి. ఇప్పుడు మరో విడత నిధులు అందిస్తున్నారు. అదానీ గ్రూప్ బాండ్లకు చెల్లించబోయే 7.7 శాతం వడ్డీ మహా ఎక్కువ అన్నట్లుగా ఎల్ఐసీ అధికారులు సెలవిస్తున్నారు. రిస్క్‌తో రాబడి సరిపోలడం లేదనేదే మార్కెట్ విశ్లేషణ. రేపు అదానీ గ్రూపు అప్పుల భారం కింద నలిగిపోతే బీమా పాలసీదారుల సొమ్ముకు ఎవరు జవాబు చెప్తారు? బీజేపీ ఒక పథకం ప్రకారం ప్రజల సంపదను అడ్డూఅదుపూ లేకుండా ప్రైవేటు జేబుల్లో పెడుతున్నదనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి? ఎల్ఐసీ భారత ప్రజల సంస్థ. అందులో ఉండేది ప్రజల సొమ్ము. దానిని ప్రమాదకరమైన రీతిలో ప్రైవేటుపరం చేయడం ఏ మాత్రం భావ్యం కాదు. కార్పొరేట్లకు కొమ్ముకాసే బీజేపీ పాలనలో ఎల్ఐసీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ గ్రూప్‌నకు ఏటీఎంగా మారడం విచారకరం.

# మూడేండ్లకే గ్యారెంటీ లేదు!



మరో పదిహేను రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరు నెలల క్రితం ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన మరిచిపోయారు. ఎవరూ గుర్తు చేసే పరిస్థితి లేదు. ఇప్పుడు గ్రామాల్లో సర్పంచ్ కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. 15 రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తామని, తమ సత్తా చూపిస్తామని మీడియా సమావేశంలో సవాల్ చేసినవాళ్లు తోక ముడిచారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ఏమవుతుందో, ఫలితాలెలా ఉంటాయో అన్నది అందరికన్నా అధికారంలో ఉన్నవాళ్లకే బాగా తెలుసు. అందుకే వాళ్లు ఎన్నికల ఊసెత్తడం లేదు. పదిహేను రోజుల మాట దేవుడెరుగు, ఇంకా మిగిలి ఉన్న మూడేండ్ల కాలంలో కూడా ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం కాంగ్రెస్ సర్కారుకు లేదు. కాంగ్రెస్ ఎప్పుడు అధికారంలో ఉన్నా పంచాయతీ ఎన్నికల నిర్వహణ పట్ల ఆసక్తి చూపదు. 'ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్‌లు అందరూ మా వారే' అని టీడీపీ ఆవిర్భావానికి ముందు సీఎంగా ఉన్న టి.అంజయ్య ప్రకటించారు. పంచాయతీ ఎన్నికలు ఎలాగూ పార్టీ రహితంగా జరుగుతాయి. అంజయ్య తరహాలో 'గెలిచినవాళ్లంతా మా వాళ్లే' అని చెప్పుకోనైనా ఎన్నికలు జరపవచ్చు. కానీ, రేవంత్ ప్రభుత్వం ఆ ధైర్యం కూడా చేయడం లేదు. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఇంతటి వ్యతిరేకతను గతంలో ఏ ప్రభుత్వమూ మూటగట్టుకోలేదు. ఆరు గ్యారెంటీల అమలు మాట దేవుడెరుగు, బీఆర్ఎస్ అమలుచేసిన పథకాలు సైతం ప్రజలకు అందడం లేదు. విద్యుత్తు కోతలను ప్రజలకు తిరిగి రుచి చూపిస్తున్నారు. హామీల అమలుకు దిక్కు లేదు.. పంచాయతీ ఎన్నికల మాట ఎలా ఉన్నా, అసలు రాష్ట్రంలో పాలన ఉందా? అనే అనుమానం కలుగుతున్నది. రిటైరై ఏడాది గడిచినా ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్ దక్కడం లేదు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, అప్పులు చేద్దామన్నా ఎవ్వరూ నమ్మడం లేదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభల్లో చెప్తున్నారు. ఓ వైపు అప్పు కోసం వెళ్తే చెప్పులు ఎత్తుకెళ్లే దొంగలా చూస్తున్నారని గత నెలలోనే చెప్పిన ఆయన, రాష్ట్రావతరణ వేడుకల్లో మాత్రం 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తానని ప్రగల్భాలు పలికారు. నెల రోజుల్లో తెలంగాణలో ఏం మారిందో మరి? సీఎంకు ఉపన్యాసాలు రాసిచ్చే పీఆర్వోలు మారి ఉండవచ్చు. అంతేతప్ప, చెప్పులు ఎత్తుకెళ్లే దొంగల స్థితి నుంచి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చే పునాదుల నిర్మాణమే జరగలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారం, కాంగ్రెస్ హై కమాండ్‌ను మచ్చిక చేసుకోవడం, కాంగ్రెస్ సీనియర్ల బలహీనతలపై సీఎంకు బాగానే అవగాహన ఉండవచ్చు. కానీ, తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చే వ్యూహం, అవగాహన, ప్రణాళిక ఆయన వద్ద లేవు. కోటి మంది మహిళలను వచ్చే మూడేండ్లలో కోటీశ్వరులను చేసేస్తామని హామీ కూడా ఇచ్చేశారు. కల్యాణలక్ష్మితోపాటు ఇస్తామన్న తులం బంగారం అడిగితే డబ్బులు లేవని చెప్తున్నారు. తులం బంగారం ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ, మూడేండ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తారట. విజన్-2047 కూడా రేవంత్‌రెడ్డి సొంత డైలాగ్ కాదు. ఈ ప్రచారం రేవంత్‌రెడ్డికి తెలియదని కాదు. 'నేను ఫొటోలు దిగి ఎవరికో నిరూపించాల్సిన అవసరం లేదు' అని చెప్తున్నారు తప్ప, అపాయింట్‌మెంట్ సాధించి ఆ ప్రచారానికి మాత్రం ఆయన చెక్ పెట్టలేకపోతున్నారు. వచ్చే మూడేండ్లు తన పదవికే గ్యారెంటీ లేని ముఖ్యమంత్రి 2047 నాటికి, అంటే ఇంకో 22 ఏండ్లలో ఏం చేస్తారో చెప్తున్నారు. ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే అదే అద్భుతం. చంద్రబాబు అయినా, మరో ప్రాంతీయ పార్టీ నాయకుడు అయినా విజన్-2020, విజన్-2047 అని ఏం చెప్పినా చెల్లుబాటు అవుతుంది. అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీ వారి చేతుల్లోనే ఉంటుంది. మరో 50 ఏండ్ల తర్వాత విజన్ గురించి కూడా వాళ్లు చెప్పుకోవచ్చు. కాంగ్రెస్‌లో హై కమాండ్ ఇష్టాలే తప్ప, సొంత ఇష్టాయిష్టాలు ఏముంటాయి? 'రాష్ట్ర అధికారిక చిహ్నంలోని చార్మినార్, కాకతీయ తోరణాలు రాచరికానికి చిహ్నాలు. నాకు నచ్చలేదు. వాటిని మారుస్తాను' అని అధికారంలోకి రాగానే సీఎం ప్రకటించారు. హై కమాండ్ అక్షింతలతో ఆ మార్పు నిరవధిక వాయిదా పడింది. అధికార చిహ్నంపైనే అధికారం లేని సీఎం 2047 వరకు ఏం చేస్తారో చెప్పడం హాస్యాస్పదం. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేద్దురు కానీ, ముందు ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు చెల్లించండి.

# నీళ్లిచ్చినందుకా నోటీసులు?



ఎన్నడూ పారని కాల్వలు నిండుగా పారుతున్నాయి. బీడువారిన పొలాలన్నీ పచ్చగా కళకళలాడుతున్నాయి. తద్వారా పంటలు విరివిగా పండుతున్నాయి. రైతుల ముఖాల్లో చిరునవ్వులు విరబూస్తున్నాయి. రైతుల ఆదాయం ఇప్పుడు రెండింతలైంది. దీనికి కారణం ఎవరో వారికీ తెలుసు. కానీ, ఆ వాస్తవాన్ని కప్పిపుచ్చడానికి ప్రభుత్వంతో పాటు కొన్ని పత్రికలూ ప్రయత్నిస్తున్నాయి. బృహత్తర పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆదినుంచీ ఇదే రాద్ధాంతం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాలికి బలపం కట్టుకుని మరీ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే, ఆయనంటే గిట్టనివారు పనిగట్టుకొని మరీ విషప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు పాలించింది కాంగ్రెస్, టీడీపీలే. ఆ పార్టీలు పేరుకే ప్రాజెక్టులు కట్టాయి. కానీ, నీళ్లు మాత్రం ఇయ్యలేదు. నీళ్లు లేనిచోట ప్రాజెక్టులు కట్టి తెలంగాణను మాయజేశారు. మా పాలమూరును దత్తత తీసుకున్నా కష్కెడు నీళ్లు ఇయ్యలే. గోదావరి, కృష్ణమ్మల ఒడ్డునే ఉన్న బిడ్డల గొంతు తడపలేకపోయారు ఆ మహా నేతలు. ఇదీ నాటి తెలంగాణ దీనస్థితి. 'మా నీళ్లు మాగ్గావాలె' అనే నినాదం ఎత్తిపట్టి, ఎలుగెత్తి చాటింది కేసీఆరే. మహోత్తర ఉద్యమంతో తెలంగాణను సాధించారు. ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని నడిపించారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు.. ఆ తర్వాత పరిస్థితులను పరికించి చూస్తే తెలిసిపోతుంది కేసీఆర్ ఏం సాధించారనేది. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సారెస్పీ అరువై ఏండ్ల చరిత్రను చూడండి. ఒక్క పంటకూ నీరందించని దుస్థితి. అదే ఎస్సారెస్పీ ఇప్పుడు రెండు తరి పంటలకూ నీరందిస్తున్నది. ఇదెలా సాధ్యమైంది? తెలంగాణలో పంట ఉత్పత్తి ఎలా పెరిగింది? అప్పుడు లేనిది, ఇప్పుడెలా సాధ్యమవుతున్నది. వీటన్నింటికీ సమాధానం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటే. దాని ఫలితంగానే నాడు పల్లేర్లు మొలిచిన రేగళ్లలో నేడు గోదారి పరవళ్లు తొక్కుతున్నది. తెలంగాణ వరదాయిని అనే పేరును గోదావరి సార్థకం చేసుకుంటున్నది. అయినప్పటికీ ఈ ఫలితాలన్నింటినీ విస్మరిస్తూ రాజకీయ బేహారులు, కుహనా మేధావులు కాళేశ్వరంపై కక్షగడుతున్నారు, విష ప్రచారాలకు దిగుతున్నారు. తిప్పిపోతలని, కరెంటు చార్జీల భారమని, నిర్వహణ అసాధ్యమని అవాకులు, చెవాకులు పేలుతున్నారు. దీనికి కార ణం లేకపోలేదు. దశాబ్దాలుగా తాము సాధించలేని ప్రగతిని కేసీఆర్ పదేండ్లలో సాధించారని, మండుటెండల్లో మత్తళ్లు దుంకించారని, జలఫలాలను తెలంగాణ రైతాంగానికి అందించారనీ ఉమ్మడి ఏపీలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేసేనాటికి ప్రధాన జలాశయం 12 టీఎంసీల సామర్థ్యం తగ్గిపోయింది. కాల్వలన్నీ పూర్తయ్యేసరికి మరో 10 టీఎంసీల సామర్థ్యం తగ్గింది. ఇక ఎస్సారెస్పీ స్టేజ్-1లో అంటే ఎల్ఎండీకి ఎగువన ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాల్వ 0-146 కిలోమీటర్ల వరకు 4,62,920 ఎకరాలు, దిగువన అంటే కాకతీయ కెనాల్ 146-284 కిలోమీటర్ల వరకు 5,05,720 ఎకరాలు, మొత్తంగా 9,68,640 ఎకరాల ఆయకట్టుకు నీరందించాల్సి ఉన్నది. అందులో 1/3 తరి, 2/3 మెట్ట పంటలకు నీరందేలా ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ, ఉమ్మడి పాలనలో ఏనాడూ స్టేజ్-1లో ఆ ఆయకట్టుకు నీరందించిన దాఖలాల్లేవు. ప్రాజెక్టు చరిత్రలో వానకాలం, యాసంగి కలిపినా మొత్తంగా 9 లక్షల ఎకరాలు దాటలేదంటే ఆ ప్రాజెక్టు దుస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఎస్సారెస్పీ మొదటి దశ ఆయకట్టుకే దిక్కు లేదంటే 1984లో రెండో దశ చేపట్టారు. కాకతీయ కాల్వను 284 కిలోమీటర్ల నుంచి 347 కిలోమీటర్లకు విస్తరించి మరో 4,40,000 ఎకరాలకు నీరందించాలని నిర్ణయించారు. రాష్ట్ర ఏర్పాటు నాటికి ఆ పనులేవీ పూర్తికాలేదు. మరోవైపు పూర్తయిన కాల్వలు సైతం నీళ్లివ్వకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ప్రాజెక్టు కింద ప్రతిపాదించిన ఆయకట్టు అంతా కాగితాలపై తప్ప, వాస్తవంలో నాలుగైదు లక్షల ఎకరాలకు నీళ్లు పారడమే గగనమైంది. నిజాంసాగర్ కింద ఉన్న ఆయకట్టుదీ అదే దుస్థితి. చెరువుల కింద ఆయకట్టూ అంతమాత్రమే. కాళేశ్వరం పూర్తయిన తర్వాత స్టేజ్-1, స్టేజ్-2ల ద్వారా ప్రాజెక్టు కింద మొత్తం ఆయకట్టుకు రెండు పంటలకు నీరందుతున్నది. కేంద్రప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టు డీపీఆర్‌లో 18.25 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, వరదకాల్వ, సింగూరు ప్రాజెక్టుల కింద 18.82 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమే. కాళేశ్వరం ద్వారా తొలి ప్రయోజనం పొందేది, ప్రస్తుతం లబ్ధి పొందుతున్నది కూడా పైన పేర్కొన్న ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టు రైతాంగమే. ఆ ప్రాజెక్టుల్లో నీటి సరఫరాకు కాల్వల వ్యవస్థ సిద్ధంగా ఉండటమే అందుకు కారణం. పదేండ్లలో రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు మూడు రెట్లు పెరుగడానికి కాళేశ్వరం ప్రాజెక్టు దోహదం చేసిందనేది అక్షర సత్యం. వ్యవసాయ ఉత్పత్తులే కాదు, చేపల ఉత్పత్తి కూడా అదే స్థాయిలో పెరిగింది. ప్రజల ఆదాయం పెరిగినందువల్ల పరోక్ష పన్నుల రూపంలో కూడా గణనీయమైన ఆదాయం రాష్ట్ర ఖజానాకు చేరుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా రాబోయే వందేండ్ల వరకు హైదరాబాద్ నగరానికి నీటికి ఢోకా లేదు. తెలంగాణ ప్రగతిలో కీలకమైన కాళేశ్వరాన్ని చూసి ఓర్వలేక కొందరు.. తెలంగాణ బీళ్లకు నీళ్లు పారడం చూడలేక ఇంకొందరు.. దశాబ్దాల ఉమ్మడి పాలనా వైఫల్యాలను ఎత్తిచూపుతున్నదనే ఆక్రోశం.. తమ అసమర్థతను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో మరికొందరు రాజకీయ బేహారులు, అవకాశాల కోసం ఆ రాజకీయ నేతల పంచన చేరిన కుహనా మేధావులు ఇంకొందరు.. అంతా కలిసి ప్రాజెక్టుపై ముప్పేట దాడి చేస్తున్నారు. కట్టుకథలతో అప్రతిష్ట పాల్జేయాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ఎన్ని కుట్రలు చేయాలో అన్నీ చేస్తున్నారు. ఇప్పుడు మేడిగడ్డ బరాజ్ వంతు వచ్చింది. ఆ ఘటనను సాకుగా చూపి మొత్తంగా ప్రాజెక్టే నిరర్థకమనే విష ప్రచారాన్ని మళ్లీ ప్రారంభించారు. తెలంగాణ వ్యతిరేక శక్తులన్నీ కలిసి ఏకంగా కేసీఆర్‌ను దోషిగా చూపాలనే కుట్రలకు తెరలేపాయి. అందులో భాగంగానే ఈ కమిషన్ విచారణ, కేసీఆర్‌కు నోటీసులు. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ప్రజలను భ్రమల్లో కొంతకాలం ఉంచవచ్చేమో కానీ, ఎల్లకాలం ఉంచడం ఎవరితరమూ కాదు. ఎవరెన్ని విధాలుగా దుష్ప్రచారం చేసినా కేసీఆర్ రూపొందించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రగతి రథచక్రం. ఇది అక్షర సత్యం.

# మనుషులు మాయం మృతదేహాలు దహనం

మనది ప్రజాస్వామ్య దేశమని గొప్పగా చెప్తుంటాం. ప్రజాస్వామిక హక్కులేమో గానీ ప్రాథమిక హక్కుల ఫలాలు కూడా అందుకోలేకపోతున్నాం. మన దేశంలో అలాంటి పాలన సాగుతున్నది. ఇప్పటికే నక్సలైట్ల పేరిట 18 వేల నుంచి 20 వేల మందిని ఎన్‌కౌంటర్ చేశారని చరిత్ర చెప్తున్నది. నక్సలైట్ ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వాల అణచివేత రూపాలు మారుతున్నాయే తప్ప, హత్యాకాండలు మాత్రం ఆగడం లేదు.నారాయణపూర్‌లో 2025 మే 21న జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు చనిపోయారని ప్రభుత్వం చెప్తున్నది. కానీ, అది ఎన్‌కౌంటర్ కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. సజీవంగా పట్టుకున్న నంబాల కేశవరావును చిత్రహింసలు పెట్టి ప్రభుత్వం కాల్చిచంపిందనే ఆరోపణలు వస్తున్నాయి. ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలేనని హక్కుల సంఘాలు దశాబ్దాల నుంచి దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నాయి. అయినా ప్రభుత్వాల్లో చలనం రావడం లేదు. అయితే, 1995లో మధుసూదన్‌రావు హత్య తర్వాత ఉమ్మడి ఏపీ న్యాయస్థానంలో సుదీర్ఘ న్యాయపోరాటం జరిగింది. తత్ఫలితంగా విస్తృత ధర్మాసనం ఒక కీలక తీర్పు వెలువరించింది. ఆ తీర్పు ఫలితంగా ఎన్‌కౌంటర్ల హత్యాకాండలు ఆగిపోతాయని భావించాం. కానీ, ఆ తీర్పును నిలిపివేయాలని కోరుతూ చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ తీర్పును నిలిపివేస్తూ, దాని స్థానంలో సుప్రీంకోర్టు బలహీనమైన (పీయూసీఎల్ వర్సెస్ మహారాష్ట్ర) తీర్పును ఖరారు చేసింది. నాటినుంచి ఈ ఎన్‌కౌంటర్ల హత్యాకాండలు కొనసాగుతూనే ఉన్నాయి. గతంలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో సుమారు 400 మందికి పైగా ఆదివాసీలు మరణించారు. 2005లో కొనసాగిన సల్వాజుడుంకు మరో రూపమే ప్రస్తుత 'ఆపరేషన్ కగార్'. నాడు ఆదివాసీల బేస్‌క్యాంపులను ఏర్పాటు చేయగా, నేడు దేశంలోని లక్షలాది మంది సాయుధ బలగాలను ఆదివాసీ ప్రాంతాలకు తరలించి సాయుధ బేస్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నారు. దండకారణ్యాన్ని చుట్టుముట్టిన సాయుధ బలగాల చేతుల్లో ఆదివాసీలు చనిపోతూనే ఉన్నారు. ఆదివాసీల హననం తర్వాత అడవిని కార్పొరేట్లకు ప్రభుత్వం పూర్తిగా అప్పగించేస్తుంది. దాంతో ప్రభుత్వ బాధ్యత తీరిపోతుంది. ప్రభుత్వాలకు ఆ కార్పొరేట్ కంపెనీలు వేల కోట్ల రూపాయలు ముట్టచెప్తాయి. కార్పొరేట్లకు ఖనిజ సంపద ఇస్తున్న ప్రభుత్వం.. ప్రజలకు మాత్రం వారి కుటుంబ సభ్యుల మృతదేహాలు కూడా ఇవ్వడం లేదు. ఇదెంత అమానుషం. కుమ్రం భీం పోరాటం తర్వాత నిజాం సర్కారు మానసిక తత్వవేత్త హైమన్‌డార్ఫ్‌ను తీసుకువచ్చి పరిశోధన చేసి మరీ వారి సమస్యలను తీర్చే ప్రయత్నం చేసింది. కానీ, నక్సలైటు ఉద్యమంపై ఏ ప్రభుత్వమూ అటువంటి పరిశోధన చేయలేకపోయింది. అందుకు బదులుగా నిరంతరం అణచివేతనే నమ్ముకున్నది. అందువల్ల ఆ ఉద్యమం మరింతగా విస్తృతమై ఏదో ఒక రూపంలో, ఏదో ఒక పేరిట 17 రాష్ట్రాల్లో ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నది. ప్రభుత్వాలు హత్యాకాండలను నమ్ముకున్నంతగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని విశ్వాసంలోకి తీసుకోలేపోయాయి. అందువల్లనే ఏ ప్రభుత్వమైనా గాని సాయుధ బలగాల ద్వారా వివిధ రకాల ఆపరేషన్లు చేయించడం, ఎన్‌కౌంటర్ల పేరిట శాంతిభద్రతలను కాపాడుతున్నట్టుగా నటిస్తున్నాయి. ప్రభుత్వం ఇటీవల అత్యంత దారుణంగా నంబాల సహా 28 మందిని ఎన్‌కౌంటర్ పేరిట హత్య చేసింది. వారిలో ఏపీ, తెలంగాణకు చెందినవారు ఐదుగురున్నారు. వారి మృతదేహాలను కుటుంబసభ్యులకు ఇవ్వలేదు. పైగా మృతదేహాల కోసం వెళ్లిన కుటుంబసభ్యులు, బంధువులకు కౌన్సెలింగ్ పేరిట భయానక వాతావరణాన్ని సృష్టించడం అత్యంత ఖండనీయం. పెద్దగా రాజకీయ చైతన్యం లేకపోయినా వారు బలమైన రాజకీయ పోరాటాన్ని కొనసాగించారు. వాళ్లకు తెలిసినంతగా కూడా ప్రభుత్వాలకు తెలియకుండా పోయింది. మనిషి సజీవంగా ఉన్నప్పుడే రాజకీయ అవగాహనతో పోరాటాలు చేస్తాడు. విగతజీవిగా రాజకీయాలేం చేస్తాడు? ఆ మాత్రం తెలియకుండా మృతదేహానికి ఇవ్వాల్సిన గౌరవమర్యాదలు ఇవ్వకపోవడం ఎంత అన్యాయం? 1995-2000 మధ్యలో శవాల స్వాధీన కమిటీ పేరుతో మృతదేహాలకు హక్కులుంటాయని డిమాండ్ చేస్తూ, గౌరవంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన ఘనత తెలుగు ప్రజానీకానికి ఉన్నది. ఆ చైతన్యం నుంచే కుటుంబ సభ్యులందరూ నారాయణపూర్‌కు వెళ్లి తమవారి మృతదేహాల కోసం వారం రోజులు పడిగాపులు కాశారు. కానీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం కాటికాపరి అవతారమెత్తింది. అయితే, ఉద్దేశపూర్వకంగా ఈ మృతదేహాలను రానివ్వకుండా చంద్రబాబు అడ్డుకున్నాడనే ఆరోపణలున్నాయి. ఎక్కడ చనిపోతే అక్కడే దహనం చేస్తే ఉద్యమకారుల దాడుల్లో చనిపోయిన రాజకీయ నాయకులకు స్వగ్రామాల్లో ఎందుకు



అంత్యక్రియలు నిర్వహించారు? ఈ ఐదుగురి మృతదేహాల అంతిమ సంస్కారాలు నిర్వహించకుండా ప్రభుత్వం ఎందుకు అడ్డుపడింది? ఇది మావోయిస్టు ఉద్యమ చైతన్యం కాదు. ఒక కుటుంబ మృతదేహానికి సంబంధించిన చైతన్యం. ఆ చైతన్యాన్ని కూడా అణచివేసే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం ఏ ప్రజాస్వామిక హక్కులు, ఏ ప్రాథమిక హక్కులను కాపాడగలుగుతుంది? ఇప్పటికే దేశంలో గాని, రాష్ట్రంలో గాని ప్రాథమిక హక్కులు అమలవుతున్నాయా అంటే కచ్చితంగా చెప్పలేం. రాజకీయ ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా, రాజకీయ పార్టీల అభివృద్ధే దేశాభివృద్ధిగా పాలకులు భావిస్తున్నారు. ప్రభుత్వాలపై విశ్వాసం కోల్పోయిన ప్రజలు ప్రజాస్వామిక విలువల్లో భాగంగా వారి వారి పోరాటాలు, ఆచరణను వాళ్లే నిర్దేశించుకుంటారు. అది వాళ్ల హక్కు కూడా.

# మత్స్యకారులపై కక్షగట్టిన కాంగ్రెస్



తెలంగాణ తొలి ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనా కాలంలో పదేండ్లపాటు కళకళలాడిన రాష్ట్ర మత్స్యరంగం, స్వయంగా ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న మత్స్యశాఖ గడిచిన ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో కునారిల్లుతున్నాయి. ఈ రంగంపై ప్రత్యక్షంగా ఆధారపడిన నాలుగున్నర లక్షల మంది మత్స్యకారులు, పరోక్షంగా ఆధారపడిన వారి కుటుంబ సభ్యులు 20 లక్షల మంది తిండికి నోచుకోక విలవిల్లాడుతున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని మత్స్యకారుల కోసం సరికొత్త పథకాలను ప్రవేశపెట్టి, తమ బతుకులకు మరింతగా భరోసాను కల్పిస్తుందని మత్స్యకారులు గంపెడాశలు పెట్టుకున్నారు. కానీ, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను సైతం కాంగ్రెస్ అటకెక్కించింది. దీంతో మత్స్యకారులు ఇప్పుడు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ మత్స్యరంగం పూర్తి నిర్లక్ష్యానికి గురైంది. తెలంగాణ సిద్ధించాక బీఆర్ఎస్ సర్కారు వినూత్న పథకాలను ప్రవేశపెట్టి మత్స్యకారుల్లో కొత్త ఆశలను చిగురింపజేసింది. అయితే, గత ఏడాదిన్నరగా ఆ ఆశలన్నీ మళ్లీ అడుగంటిపోయాయి. మొత్తంగా మత్స్యరంగమే అగమ్యగోచరంగా తయారైంది. ఎన్నికల వేళ కాంగ్రెస్ వాగ్దానాలను చూసి ఆ పార్టీ అధికారంలోకి వస్తే మత్స్యరంగం అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేస్తుందని మత్స్యకారులు నమ్మారు. తమ బతుకులు మరింతగా మెరుగుపడతాయని ఆశపడ్డారు.. చేపపిల్లల పంపిణీ పథకం కోసం రూ.100 కోట్లను ప్రభుత్వం కేటాయించినట్టు అధికారులు నమ్మబలికారు. గతంలో వలె కాకుండా వినూత్నంగా ఈసారి రెండు దశల్లో 50 శాతం చొప్పున పంపిణీ చేస్తామని, చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. కానీ, మత్స్యశాఖ అధికారులు ప్రకటించిన లెక్కల ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల చేపపిల్లలను మాత్రమే నీటివనరుల్లో వదిలారు. రిజర్వాయర్లలో రొయ్య పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేశారు. గతంలో బీఆర్ఎస్ సర్కారు ఏటా 60-86 కోట్ల చేపపిల్లలను రాష్ట్రంలోని చెరువుల్లో వేసింది. దీంతో గతాన్ని గుర్తుచేసుకొని, ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును చూసి మత్స్యకారులు నెత్తీనోరు బాదుకుంటున్నారు. 2023-24 సంవత్సరంలో పంపిణీ చేసిన చేపపిల్లల బిల్లులను పూర్తిగా చెల్లిస్తేనే తాము 2024-25 సంవత్సరానికి చేపపిల్లలను పంపిణీ చేస్తామని కాంట్రాక్టర్లు తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో స్వయంగా మత్స్యశాఖ డైరెక్టర్ కాంట్రాక్టర్లకు హా మీ ఇచ్చారు. అయినప్పటికీ, గతేడాది పంపిణీ చేసిన 28 కోట్ల చేపపిల్లలకు సంబంధించిన సుమారు రూ.34 కోట్లు ఇప్పటివరకు చెల్లించలేదు. కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను సైతం మత్స్య శాఖ సాకులు చెప్తూ పాటించడం లేదు. రాష్ట్ర మత్స్యరంగానికి వెన్నెముకలా నిలుస్తున్న మత్స్యసహకార సంఘాల వ్యవస్థ ఏడాదిన్నరలో పూర్తిగా నిర్వీర్యమైంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రంలో సుమారు 3,650 మత్స్యసహకార సంఘాల్లో దాదాపు 3 లక్షల మంది మత్స్యకారులు సభ్యులుగా ఉన్నారు. బీఆర్ఎస్ హయాంలో రెండు దశల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాల ఫలితంగా మత్స్యసహకార సంఘాల సంఖ్య 6 వేలకు, సభ్యుల సంఖ్య సుమారు నాలుగున్నర లక్షలకు చేరుకున్నది. మహిళా మత్స్యసహకార సంఘాలతోపాటు మత్స్య మార్కెటింగ్ సొసైటీలను సైతం కొత్తగా ఏర్పాటు చేశారు. ప్రతీ కుటుంబంలో నుంచి 18-60 ఏండ్ల వయసున్న కనీసం ఒక్కరిని అయినా మత్స్యసహకార సంఘాల వ్యవస్థలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకున్నది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కొత్త మత్స్యసహకార సంఘాలను ఏర్పాటు చేయలేదు. సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిగా నిలిపివేసినట్టు ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం అప్పటి ప్రభుత్వం జిల్లాల సంఖ్యను 33కు పెంచగా, అందుకు అనుగుణంగా జిల్లా మత్స్యసహకార సంఘాల వ్యవస్థను కూడా పూర్తిగా పునర్వ్యవస్థీకరించింది. 33 జిల్లాల్లోనూ సహకార సంఘాలను కొత్తగా ఏర్పాటు చేసి, తాత్కాలిక కమిటీలను నియమించింది. సహకార ఎన్నికల చట్టం నిబంధనలకు అనుగుణంగా ఈ సంఘాలకు, రాష్ట్రస్థాయిలో 'తెలంగాణ రాష్ట్ర మత్స్యసహకార సంఘాల సమాఖ్య' (ఫిషరీస్ ఫెడరేషన్) పాలక మండలికి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కాంగ్రెస్ సర్కారును పలుమార్లు ఆదేశించింది. అయినా మత్స్యశాఖ ఉన్నతాధికారులు కుంటిసాకులతో కాలయాపన చేస్తున్నదే తప్ప ఎన్నికలు నిర్వహించడం లేదు. ఉమ్మడి ఏపీలో నిర్లక్ష్యానికి, అణచివేతకు గురైన తెలంగాణ మత్స్యరంగాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు పరిచింది. దేశంలో ఎక్కడా లేని విధంగా 2016 నుంచి 2023 వరకు ఎనిమిది దశల్లో రూ.కోట్ల వ్యయంతో 100 శాతం సబ్సిడీతో ఏటా ఉచితంగా చేపపిల్లలు పంపిణీ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగా రాష్ట్రంలోని చెరువులన్నీ ఎల్లవేళలా నిండుకుండల్లా తొణికిసలాడాయి. ఫలితంగా రాష్ట్రంలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. మత్స్యసహకార సంఘాలను మరింతగా బలోపేతం చేయాలనే సంకల్పంతో 'జాతీయ సహకార ఆర్థిక సంస్థ' (ఎన్సీడీసీ) రుణసాయంతో రూ.వెయ్యి కోట్లతో సమీకృత మత్స్య అభివృద్ధి పథకాన్ని అమలుచేసింది. 'నీలి విప్లవం', 'ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన' లాంటి కేంద్రప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసింది. గత ప్రభుత్వం అమలుపరిచిన ఉచిత చేపపిల్లల పంపిణీ పథకాన్ని అటకెక్కించాలని కాంగ్రెస్ సర్కారు కుట్ర చేస్తున్నది. అందులో భాగంగానే గతేడాది 50 శాతం చేపపిల్లలను మాత్రమే పంపిణీ చేసింది. రాష్ట్రంలోని 26,320 నీటివనరుల్లో 85.60 కోట్ల చేపపిల్లలు, 10 కోట్ల రొయ్యపిల్లలను వదిలేందుకుగానూ రూ.122 కోట్లు కేటాయించాలని మే నెలలోనే ప్రభుత్వానికి మత్స్యశాఖ అధికారులు ప్రతిపాదనలు సమర్పించారు. కానీ, రాష్ట్రప్రభుత్వం దీనిపై ఇప్పటికి స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో ఉచిత చేపపిల్లల పంపిణీ పథకాన్ని అమలు చేయడం సాధ్యం కాదని అధికారులు చేతులెత్తేసే పరిస్థితి తలెత్తింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మత్స్య రంగం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 'ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ఏర్పాటు చేస్తామని స్వయంగా రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోనూ ఈ హామీని పొందుపరిచారు. హామీ ఇచ్చిన రేవంత్ ఇవాళ మత్స్య శాఖ మంత్రిగా ఉన్నారు. ఆ హామీని అమలు చేయాలనే సోయి ముఖ్యమంత్రికి ఉన్నట్టు ఏ కోశానా కనిపించడం లేదు. అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు వివిధ వర్గాలకు అడ్డదిడ్డంగా హామీలు గుప్పించి మోసం చేసినట్టుగానే, మత్స్యకార కుటుంబాలను ఆయన మోసం చేశారు.

# సాహితీ ద్వారాలు తెరిస్తే విశ్వ దర్శనమే..



జ్ఞాన్‌పీఠ్ అవార్డు గ్రహీత, తెలంగాణ ముద్దుబిడ్డ డాక్టర్ సి.నారాయణ రెడ్డి స్మృతిలో ఏటా ప్రదానం చేస్తున్న 'విశ్వంభర' జాతీయ సాహిత్య పురస్కారానికి (2025) గాను ప్రముఖ అస్సామీ కవి నీలిం కుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 29న హైదరబాద్‌లో జరిగే కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేయనున్నారు. అస్సామీ సాహిత్యంలో ఒక ప్రత్యేక ముద్ర వేసిన కవి నీలిం కుమార్. సాధారణమైన మాటలతో అసాధారణమైన భావాలను అల్లగలిగే సత్తా ఆయనది. అలంకారాలు లేకుండా, లోతైన భావాలను ఆవిష్కరించే ఆయన కవిత్వం ఆసక్తికరమైన ప్రయాణం. విశ్వంభర అవార్డు సందర్భంగా నీలిం కుమార్‌తో వారాల ఆనంద్ ఇంటర్వ్యూ 'నమస్తే తెలంగాణ' పాఠకుల కోసం ప్రత్యేకం అవార్డు అంటే ఏమిటి? అవార్డును ఎట్లా పరిగణిస్తారు? ఇప్పటికే మీరు మీ కవిత్వానికి అనేక అవార్డులు పొందారు కదా. నా దృష్టిలో బహుమతి అంటే నా శ్రమకు గుర్తింపుగా, నా సాహిత్య రచనలకు మద్దతుగా నిలిచే ఒక గుర్తింపు. అయితే బహుమతులు మాత్రమే సాహిత్యకృతులను కొలిచే సాధనాలు కావు, తీర్పు చెప్పే ప్రమాణాలు కాకూడదు. ఒక రచయిత తన కళ పట్ల చూపే నిబద్ధతకు బహుమతులు గుర్తింపుగా నిలుస్తాయని నేను నమ్ముతున్నాను. అంతేకాదు, రచయితలలో ప్రేరణ నింపుతూ, మరింత విశిష్టమైన రచనలు చేయడానికి ఉత్తేజాన్ని కలిగిస్తాయి.

**ఈశాన్య భారత రాష్ట్రాల్లో సాహిత్యం, ముఖ్యంగా కవిత్వ స్థితిగతులు ఎలా ఉన్నాయి?**

ఈశాన్య భారతదేశం వైవిధ్యానికి పెట్టింది పేరు. ఆ ప్రాంతం వైవిధ్యానికి, విభిన్నతకు నిలయంగా ఉంది. అక్కడ ప్రతి రాష్ట్రం తనదైన ప్రత్యేక గుర్తింపును కలిగి ఉండటం ఆ మొత్తం ప్రాంతానికి ప్రత్యేకతను తీసుకువస్తుంది. భిన్నమైన భాషలు, మాండలికాలు, రంగురంగుల దుస్తులు, ఆచారాలు, పండుగల వంటి ప్రతి అంశమూ ఆ ప్రాంతంలో సమృద్ధిగా ఉన్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుంది. భారతదేశంలోని ప్రధాన రాష్ట్రాల నుంచి ఆ ప్రాంతానికి ఉన్న భౌగోళిక దూరం కూడా అక్కడి సాహిత్య స్వరాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దింది. అక్కడి కవిత్వంలోని విషయాలు, వస్తువులు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. ప్రజల పోరాటాలు, విజయాలు, ప్రకృతి సౌందర్యం, ఆచార సంప్రదాయాల సౌరభం ఇవన్నీ అక్కడి కవిత్వానికి ప్రాణం పోస్తాయి. ఈ తరం యువతలో చదువడంపై ఆసక్తి తగ్గిపోతుందన్నది ఇవ్వాల్టి పెద్ద ఫిర్యాదు. వారు ఎక్కువగా దృశ్య మాధ్యమాల వైపు, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వం టివి చూసే దిశగా ఆకర్షితులవుతున్నారని అంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?నేటితరం చదువడం తగ్గిందని, వారు తమ దృష్టిని దృశ్య వీధులపై వీడియోలు, ముఖ్యంగా వంటివాటిపై మరల్చుకుంటున్నారని చాలామందిలో ఒక పెద్ద హృదయ వేదన ఉన్నది. ఇది పూర్తిగా నిరాధారమనటానికి లేదు. ఆధునిక సాంకేతికత, సామాజిక మాధ్యమాల విప్లవం మన జీవనశైలిని మారుస్తున్న సంగతిని అంగీకరించక తప్పదు. వీడియోలు వేగంగా వినోదాన్ని అందిస్తాయి. వేగం, సరదా, తక్షణ స్పందనలు ఇవన్నీ కొత్త తరం ఆ ప్రపంచంలో మునిగిపోయేలా చేస్తున్నాయి. కానీ, ఇది మొత్తంగా చదువడం నిలిచిపోయిందనే తుది తీర్పునకు రావడం సరైంది కాదు. పఠనపు అలవాట్లు మారుతున్నాయి, అంతే తప్ప అంతగా నశించిపోవడం లేదు. ఇప్పటి తరం చిన్నగా అయినా, నిశితంగా చదువాలని చూస్తున్నది. వారు పెద్ద నవలలు కాకుండా, కవిత్వం, సూక్తులు, బ్లాగులు, సోషల్ మీడియా ఆధారిత వ్యాసాలు చదువటం ఎక్కువగా చేస్తున్నా రు. డిజిటల్ ఫార్మాట్‌లో కూడా మంచి అంశాలు చదివేవారున్నారు. చదువడం ఒక పనిగా కాకుండా, దాన్నొక అన్వేషణగా పరిచయం చేయడం. పుస్తకం పుటల్లో జీవించే లోకాలను చూపించగలిగితే, కొత్త తరానికి చదువడం ఒక ఆటలాంటిదైపోతుంది. అంతేకాక, పుస్తక పఠనాన్ని తో పోటీ చేయించే ప్రయత్నం చేయకుండా, రెండింటినీ సమతుల్యతతో సమన్వయం చేయడం అవసరం.

**కృత్రిమ మేధస్సు పుంజుకుంటున్న ప్రస్తుత తరుణంలో అనువాదం ప్రాముఖ్యం, భవిష్యత్తు ఏమిటి?**

నిజమైన అనువాదానికి మానవ హృదయమే అవసరం. నేను గట్టిగా నమ్మేది ఏమంటే ఏఐ అనువాదం యాంత్రికమైన ప్రక్రియ మాత్రమే. అది పదాలను మార్చగలదు, గణితంగా సరిపోయే వాక్య నిర్మాణాలు ఇవ్వగలదు. కానీ, అది జీవాన్ని, జీవితాన్నివ్వలేదు. సాహిత్యం అనేది గణిత పద్ధతుల్లో కొలవలేని ఒక సజీవ ప్రక్రియ. దానిలో భావాల ప్రవాహం ఉంటుంది, సంస్కృతుల నిగూఢత ఉంటుంది, హృదయాల స్పందన ఉంటుంది. అవి యంత్రానికి చిక్కవు. ఏఐకి పదాల పరస్పర మార్పు సులభమే కానీ, ప్రజల మనసులు పలికే భాష, వారి వేదనల వెనుకనున్న మౌనం, హాస్యపు అంతర్లీన అన్వయం, కవిత్వపు కలల గుణగణాలు ఇవన్నీ మానవ అనుభూతితోనే పుట్టేవి. ఏఐ ఒక సాధనం మాత్రమే, మార్గం కాదు. సాహిత్యానువాదానికి అసలైన మూలం మనసు. భావానికి అర్థం చూపగలిగే కలాన్ని పట్టుకున్న చేతి చలనం.

**సాహిత్య రంగంలోకి అడుగుపెట్టాలనుకునే యువ ప్రతిభావంతుల కోసం మీ సూచనలు ఏమిటి?**

సాహిత్యాన్ని అభ్యసించాలనుకునే యువతకి కలమూ, రచనే కాదు%ౌ% దాని ద్వారా సమాజపు సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే గొప్ప బాధ్యత కూడా ఉన్నది. రచన అనేది ఒక నిబద్ధత. అది లోతైన అధ్యయనం, సామాజిక సూత్రపాలన, ధైర్యమైన అభిప్రాయాన్ని కోరుతుంది. సాహిత్యంలో ప్రావీణ్యం వహించాలనుకునే వాళ్లు అధ్యయనం, పరిశీలన, అనుభవం ద్వారా పరిణతి పొందాలి. జీవనంలోని అన్ని అంశాల్లోనూ చైతన్యాన్ని కలిగిస్తూ, సమాజాన్ని ముందుకు నడిపించే మార్గదర్శకులుగా ఎదగాలి. ఎందుకంటే వారు ఎప్పటికైనా భవిష్యత్తు నిర్ణయాలకు బాధ్యత వహించాల్సిన వారే. దేశ నిర్మాణంలో తమ పాత్రను నిర్వర్తించాల్సిన అవసరం ఉన్నది.

**కొత్త తరం వ్యక్తిత్వ నిర్మాణంలో సాహిత్య పాత్ర ఏమిటి?**

సాహిత్యం మన ముందు విస్తారమైన ప్రపంచానికి తలుపులు తెరుస్తుంది. అది మనలను సంకుచిత ఆలోచనలు, కట్టుబాట్లు కుళ్లిన అననుకూలమైన మనస్తత్వా ల నుంచి విముక్తం చేస్తుంది. సాహిత్యం భిన్నత్వాల నడుమ వంతెనగా నిలుస్తుంది. అది మనలను సంఘటనల మధ్య ఉన్న గోడలను అధిగమించి, ప్రపంచ పౌరులుగా మలచుకొనే శక్తిని కలిగిస్తుంది. ద్వేషం, సామాజిక విభేదాలు, అసమానత, అసహనం వంటి పరిమిత దృక్పథాల నుంచి బయటపడేందుకు సాహిత్యం ఒక శక్తివంతమైన సాధనం. ఇది మనలో అవగాహన పెంపొందించి, భిన్నత్వాన్ని అర్థం చేసుకునే దిశగా నడిపిస్తుంది. మతం, భాష, ప్రాంతం అనే అడ్డంకులను చెరిపేసి మానవత్వాన్ని, విశాలదృష్టిని ఆవిష్కరించే మార్గం సాహిత్యం. సాహిత్యానికి అడ్డుకట్టలుండవు. దాని పయనం విస్తృతమైనది, లోతైనది.

**కళలను, సాహిత్యాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వ పాత్రను మీరెట్లా విశ్లేషిస్తారు?**

కళ, సాహిత్యం, సంస్కృతిని అభివృద్ధి పరచడానికి, పరిరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయిస్తుంది. ఈ ఆర్థిక మద్దతు సమాజంలో వాటి ప్రాధాన్యాన్ని నిలుపుకొంటూ, వాటి విలువను పెంచే పనిలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సహాయంతో కళాకారులు, రచయితలు, సాంస్కృతిక సంస్థలు తమ ప్రతిభను వికసించుకునే అవకాశాన్ని పొందుతారు. కళలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రభుత్వం సృజనాత్మకత, కొత్త ఆవిష్కరణలు, వైవిధ్యం వంటి మౌలిక విలువలను ప్రోత్సహిస్తుంది. దీని ఫలితంగా మన దేశపు సాంస్కృతిక దృశ్యాన్ని విశ్వవ్యాప్తంగా ప్రతిష్ఠించగలుగుతాం.

**దేశంలోని ఇతర భాషల కవిత్వంతో పోల్చితే అస్సాం కవిత్వం ఎలా ఉంటుంది?**

అస్సామీయ కవిత్వం అక్కడి సాంస్కృతిక ఛాయల ప్రతిఫలనం. వారసత్వం, సంప్రదాయాలు, జీవనశైలిలో ప్రతి పదంలోనూ ప్రతిధ్వనిస్తుంది. అయితే, నా నమ్మకం ఏమంటే మన దేశంలోని ప్రతి భాష, ప్రతి ప్రాంతానికి ఒక్కొక్క ప్రత్యేకమైన ప్రాంతీయత ఉంది. అదే వారి కవిత్వంలో ప్రత్యేకంగా మెరుస్తూ, స్థానికతను ప్రపంచానికి పరిచయం చేస్తుంది. నదులు, ప్రకృతి అందాలు, ధైర్యంగా పోరాడే ప్రజల జీవనగాథలు ఈ కవిత్వాన్ని జీవిత వాస్తవాలకు దగ్గరగా తీసుకువెళ్తాయి. మీ అద్భుతమైన కవితలకు ప్రేరణ ఏమిటి? వాటిలో కొన్ని నేను చదివాను, తెలుగులోకి అనువదించి సాహిత్య పేజీల్లో ప్రచురించాను కూడా జీవితానుభవాలే నా కవిత్వానికి మెరుపు, మూలం. జీవితంలోని విభిన్న అనుభవాలు, విభిన్న మనుషులను కలవడం, అనేక చోట్లను అన్వేషించడం, ప్రేమ, ఒంటరితనం లాంటి భావోద్వేగాల మధ్య ప్రయాణించడం ఇవన్నీ నాకు కవిత్వం పట్ల లోతైన ఆసక్తిని కలిగించాయి. ప్రత్యేకంగా నాకు అస్సామీ భాష అంటే ఎంతో మక్కువ. దానిలోని ప్రత్యేకమైన లయ, ఛందస్సు, సౌందర్యపూరితమైన స్వరాల రూపకల్పన ఇవన్నీ నాకు ప్రేరణనిస్తూ, నా భావాలను కవిత్వంగా మలచుకోవడానికి

# జీరో గ్రావిటీ..!



నా ఆలోచనలన్నీ
ఆమె ఆకర్షణపు రేడియస్ పరిధిలో
కక్ష్యా వేగంతో ఆమె చుట్టూనే
పరిభ్రమిస్తున్నాయి..!
ఎడతెరిపి లేకుండా కురిసిన
ఆమె తొలిచూపుల తారల వర్షం
నన్ను జీరో గ్రావిటీలో ముంచేసింది..!
నా హృదయ పుస్తకంపై
ఆమె ముఖచిత్రపు ఉషోదయం
నాకు కొత్త ఫిజిక్స్‌ను పరిచయం చేసింది..!
నా గుండె దిక్సూచి ఇష్టం వచ్చినట్టు
తన దిశను మారుస్తూనే ఉంటుంది
ఆమె నడకల అలికిడి నాకు
తూర్పు దిక్కు అయింది..!
ఆమె మువ్వల అడుగుల అలజడి
నా తలపుల అక్షర కూర్పు అయ్యింది..!
ఆమె కురుల మేఘాల మధ్య మెరుపు
నా జీవితానికి ప్రేమనే మలుపు అయ్యింది..!
మూడుముళ్ల అయానిక బంధం సాక్షిగా
నా జీవన నదిలో ఆమె కలిసిపోయింది
మా ఇద్దరి ఫ్రీక్వెన్సీ ఒకేలా మారి
ఓ కొత్త అనునాదపు సంగీతాన్ని సృష్టిస్తుంది..!
ప్రతిరోజూ ఓ కొత్త సినిమా
హిట్ పాటలా మారి
న్యూటన్ గమన నియమాల తోడుగా
నవ కవిత్వమై విశ్వ వనంలో వికసిస్తుంది
ఇప్పుడు నా జీవితం
ఏక ధృవ అయస్కాంతం
ఏడు వర్ణాల సమ్మేళనం
రెండు హరివిల్లుల సంగమం

## డ్రై ఫ్రూట్స్‌లో ఇది కలిపి తింటే..
# పోషకాల పవర్ హైస్ మీ ఒంట్లో ఉన్నట్లే..



సాధారణంగా ప్రజలు డ్రై ఫ్రూట్స్‌ను రాత్రంతా నీటిలో నానబెట్టి తినడానికి ఇష్టపడతారు లేదా కొంతమంది అలానే తింటారు. కానీ తేనెతో డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల దాని ప్రయోజనాలు పెరుగుతాయని మీకు తెలుసా? అవును, తేనె మరియు డ్రై ఫ్రూట్స్ రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. అందువల్ల, మనం రెండింటినీ కలిపి తిన్నప్పుడు, దాని ప్రయోజనాలు చాలా రెట్లు పెరుగుతాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారికి డ్రై ఫ్రూట్స్, తేనె ఎల్లప్పుడూ మంచి ఎంపికలు. ఈ రెండూ తమకంటూ ప్రత్యేకమైన పోషక విలువలను కలిగి ఉంటాయి. అయితే, ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల లభించే ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని మీకు తెలుసా..? పోషకాలు సమృద్ధిగా ఉండే డ్రై ఫ్రూట్స్, వాటికి తేనెలోని ఔషధ గుణాలు తోడై, అద్భుతమైన ఆరోగ్య లాభాలను చేకూరుస్తాయి.

### డ్రై ఫ్రూట్స్, తేనె పోషకాల గని:

**డ్రై ఫ్రూట్స్ (ఎండు పండ్లు):** బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తా, అంజీర్, ఖర్జూరం, కిస్మిస్ వంటివి విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులకు గొప్ప వనరులు. ఇవి గుండె ఆరోగ్యానికి, జీర్ణక్రియకు, మెదడు పనితీరుకు, ఎముకల బలానికి తోడ్పడతాయి.

**తేనె:** సహజసిద్ధమైన చక్కెర, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, గొంతు నొప్పిని తగ్గించడానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడుతుంది.

### తేనెతో డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు:

**శక్తిని తక్షణమే అందిస్తుంది:** డ్రై ఫ్రూట్స్, తేనె కార్బోహైడ్రేట్లకు మంచి వనరులు. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. వ్యాయామం చేయడానికి ముందు లేదా శక్తి తగ్గినట్లు అనిపించినప్పుడు వీటిని తీసుకోవడం చాలా ప్రయోజనకరం. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: డ్రై ఫ్రూట్స్‌లోని విటమిన్లు, మినరల్స్, తేనెలోని యాంటీఆక్సిడెంట్లు కలిసి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: డ్రై ఫ్రూట్స్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకాన్ని నివారిస్తుంది. తేనె జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచడం ద్వారా జీర్ణక్రియను మరింత సులభతరం చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది: బాదం, వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, తేనెలోని యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది: వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్, తేనె మెదడు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను పెంచడానికి సహాయపడతాయి. విద్యార్థులు, వృద్ధులకు ఇది చాలా ప్రయోజనకరం. ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది: ఖర్జూరం, అంజీర్ వంటి డ్రై ఫ్రూట్స్‌లో కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడానికి సహాయపడతాయి.

**అలసటను తగ్గిస్తుంది:** శారీరక లేదా మానసిక అలసటతో ఉన్నప్పుడు, తేనెతో కలిపిన డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది.

సహజసిద్ధమైన స్వీటెనర్: చక్కెర బదులుగా తేనెతో డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల అనవసరమైన క్యాలరీలను తగ్గించుకోవచ్చు. అదే సమయంలో సహజసిద్ధమైన తీపిని ఆస్వాదించవచ్చు.

ఎలా తీసుకోవాలి?

ఒక గిన్నెలో మీకు నచ్చిన డ్రై ఫ్రూట్స్ (బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, కిస్మిస్, అంజీర్, ఖర్జూరం మొదలైనవి) తీసుకుని, వాటిపై ఒకటి లేదా రెండు చెంచాల స్వచ్ఛమైన తేనెను వేసి బాగా కలపండి. ఉదయం అల్పాహారంతో పాటు లేదా సాయంత్రం చిరుతిండిగా వీటిని తీసుకోవచ్చు. పాలు, పెరుగు, ఓట్స్ లేదా సలాడ్‌లలో కూడా వీటిని కలిపి తీసుకోవచ్చు.

**ముఖ్య సూచన:**

అతిగా తినకుండా చూసుకోవాలి. ఎందుకంటే డ్రై ఫ్రూట్స్, తేనె రెండూ క్యాలరీలు ఎక్కువగా ఉండే ఆహారాలు. మధుమేహం ఉన్నవారు లేదా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. తేనెతో కూడిన డ్రై ఫ్రూట్స్ మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.ఈ వార్త మీకు అవగాహన కల్పించడానికి మాత్రమే అందించాం. దీన్ని ఇంటి నివారణలు, సాధారణ సమాచారం కొరకు అందించాం. టీవీ9 దీనిని నిర్ధారించలేదు. మీ ఆరోగ్యం లేదా చర్మానికి సంబంధించి ఏదైనా టిప్స్ పాటించే ముందు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి.

# మీ పిల్లలు మట్టి తింటున్నారా.? శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా.?





పిల్లలు బయట ఆడుకోవడానికి ఇష్టపడతారు. వారి మనస్సులు ఎల్లప్పుడూ రంగులు, అల్లికలతో కూడిన ప్రకృతి ప్రసాదాల పట్ల ఆకర్షితం అవుతున్న. అందుకని, వారి నోటిలో గుప్పెడు మట్టి వేసుకొని తినడం మీరు వినడం, చూడటం సర్వసాధారం. కానీ పిల్లలు అనుకోకుండా బురద తిన్నప్పుడు సరిగ్గా వారి శరీరంలో ఏమి జరుగుతుంది? ఈరోజు మనం ఈ స్టోరీలో పూర్తి వివరంగా తెలుసుకుందామా మరి..

పిల్లలు అనుకోకుండా మట్టిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలు నేల రకం, దాని కాలుష్య స్థాయిని బట్టి మారుతూ ఉంటాయి. మట్టి తినడం పిల్లల జీర్ణవ్యవస్థ నాశనం అవుతుంది. పిల్లలు ప్రమాదవశాత్తు మట్టిని తిన్నప్పుడు, మొదటగా వారి శరీరం ఆ పదార్థాన్ని నిర్వహించడానికి ప్రయత్నించవచ్చు. ఫలితంగా, అది కడుపులో స్వల్ప వాంతులు లేదా వికారం వంటి స్వల్ప అవాంతరాలను కలిగిస్తుంది. శరీరంలోకి తీసుకున్న మట్టిని శు భ్రపరిచే ప్రయత్నంలో శరీర రోగనిరోధక వ్యవస్థ వాంతులు లేదా విరేచనాలను రేకెత్తిస్తుంది.

చాలా మంది పిల్లలకు, మట్టిని తిన్న వెంటనే ఎటువంటి తీవ్రమైన సమస్యలు ఉండవు. కానీ బ్యాక్టీరియా, పరాన్నజీవులు లేదా విష పదార్థాలను కూడా జీర్ణం చేసుకునే ప్రమాదం ఉంటుంది. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. తల్లిదండ్రులు పరిష్కరించని ఏవైనా లక్షణాలను గమనిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. పిల్లల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కొంత ధూళి లేదా బురదను తీసుకోవడం ఒక పాత్ర పోషించే అవకాశం ఉంది.

మీ పిల్లవాడు బురద తినకుండా చూసుకోండి. ఈ విదేశీ ఏజెంట్లకు పిల్లవాడు సహజంగా గురికావడం వల్ల, అతని రోగనిరోధక శక్తి మంచి ఏజెంట్ల నుండి చెడు ఏజెంట్లను వేరు చేయడం నేర్చుకుంటుంది. ఇది పిల్లల జీవితంలోని తరువాతి దశలో ఏవైనా అలెర్జీ ప్రతిచర్యలు లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధులు రాకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

పిల్లలు మట్టి తినడం వల్ల తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను కలిగించే ప్రమాదాలలో ఒకటి. జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే కోలి లేదా సాల్మొనెల్లా వంటి వ్యాధికారక సూక్ష్మజీవులను తీసుకోవడం.

వివిధ బ్యాక్టీరియాలతో పాటు, బురదలో ఉండే గియార్డియా అనే పరాన్నజీవి కొన్ని జీర్ణ సమస్యలు, శరీరం నుండి నీటిని కోల్పోవడానికి దారితీస్తుంది. నేలలో పురుగుమందులు, భారీ లోహాలు వంటి రసాయనాలు అలాగే కర్మాగారాల నుండి వచ్చే హానికరమైన పదార్థాలు కూడా ఉండవచ్చు. ఇది దీర్ఘకాలిక ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుంది.

నిజానికి, సహజంగా నేలపై పడటం వల్ల పిల్లల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. అయితే,

తల్లిదండ్రులు తమ పిల్లలు తీసుకునే నీటిని పరిమితం చేయడంలో అప్రమత్తంగా ఉండాలి. వారు చాలా కలుషితమైన ప్రదేశాలకు వెళ్లకుండా చూసుకోవాలి. ఎందుకంటే అలాంటి పదార్థాలను ఎక్కువగా లేదా తరచుగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హానికరమైన ప్రభావాలు ఉండవచ్చు. మట్టి లేదా ధూళిని ఎక్కువగా

# శివయ్య దర్శనానికి కాశీ వెళ్తున్నారా.? ఇవి చూడాల్సిందే..





వారణాసి.. ఇది భారతదేశ ఆధ్యాత్మిక కేంద్రం. ఏటా చాలామంది మంది భక్తులు ముక్కంటి దర్శనానికి వెళ్తుంటారు. అయితే ఇక్కడ కొన్ని ప్రదేశాలు మాత్రమే సందర్శిస్తారు. కాశీలో అనేక రహస్య దేవాలయాలు ఉన్నాయి. ఇవి చాలామందికి తేలింది.

మరి వారణాసిలో ఉన్న రహస్య ఆలయాలు ఏంటి.? ఈరోజు తెలుసుకుందాం..

పిత మహేశ్వర శివలింగం: ఈ ప్రత్యేకమైన ఆలయం షీట్ల వీధిలో 40 అడుగుల భూగర్భంలో ఉంది. ఒక చిన్న ద్వారం ద్వారా మాత్రమే చేరుకోవచ్చు. ఇది శక్తివంతమైన శివలింగం అని నమ్ముతారు. భక్తులు ఈ ద్వారం ద్వారా మాత్రమే దీనిని వీక్షించగలరు.

కాశీరాజ్ కాళీ ఆలయం: గొడోలియా చౌక్ సమీపంలో ఉన్న ఈ కాశీరాజ్ కాళీ ఆలయానికి సులభంగా చేరుకోవచ్చు. కానీ పర్యాటకులు ఇది ఎక్కడ ఉందో తెలియక తరచుగా తప్పిపోతారు. గైడ్ ఎవరైన ఉంటె తీసుకొని వెళ్లడం మంచిది.

**బాబా కీనారామ్ మందిర్:** ప్రశాంతమైన, తక్కువ రద్దీ ఉన్న ఆధ్యాత్మిక అనుభవాన్ని కోరుకునే వారు ఈ ఆలయాన్ని తప్పక సందర్శించాలి. శైవ మతంలోని అఘోరి తీర్థయాత్ర స్థలం. ఇది రవీంద్రపురిలో ఉంది.

చింతామణి మహాదేవ్ మందిర్: కాశీ విశ్వనాథ్ కారిడార్ నిర్మాణ సమయంలో పాత భవనాల శిథిలాల మధ్య కనుగొనబడిన ఆలయం ఇది. ఈ ఆలయానికి శివుని పెద్ద కుమారుడు గణేశుడు పేరు పెట్టారు. అతన్ని చింతామణి అని కూడా పిలుస్తారు.

**కుంభ మహాదేవ్ మందిర్ (సముద్ర మంథన్):** కారిడార్ ప్రాజెక్ట్ సమయంలో వెలికితీసిన మరొక ఆలయం కుంభ మహాదేవ్ మందిర్ ఈ ఆలయం మణికర్ణికా ఘాట్ సమీపంలో ఉంది. ఈ భవనం మొత్తం శిల్పకళాతో ఆకట్టుకుంటుంది. అలంకరణలో కుంభ (కుండ) ఆభరణాలను విపరీతంగా ఉపయోగించినందున దీనికి కుంభ మహాదేవ్ అని పేరు పెట్టారు.

**భారత్ మాతా మందిర్:** ఇది భారతమాతకు అంకితం చేయబడిన అంతగా తెలియని ఆలయం. దేశ చరిత్రపై ఒక ప్రత్యేకమైన దృక్పథాన్ని అందిస్తుంది. వారణాసిలోని మహాత్మా గాంధీ కాశీ విద్యాపీఠం క్యాంపస్‌లో ఉంది. ఈ ఆలయంలో సాంప్రదాయ దేవతల విగ్రహాలకు బదులుగా, పాలరాయితో చెక్కబడిన అఖండ భారత్ భారీ పటం ఉంది. ఈ ఆలయం భారత మాతకు అంకితం చేయబడింది.

